RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :131 మంగళవారం, ఆగష్టు 26, 2025, పేజీలు -20 వెల :5/-





## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- ఓయూ పర్యటనలో బిఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్

హైదరాబాద్,ఆగస్ట్25 : ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. రాజకీయ నాయకులు తమ - మిగతా2లో

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

- తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
- తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
- మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్25 : తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. - మిగతా2లో

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం



నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్

సిఎం ఓయూ పర్యటనపై హరీశ్రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్25 : సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ- పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.- మిగతా2లో



## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు

దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు

న్యూఢిల్లీ,ఆగస్ట్25 : ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. - మిగతా2లో

## అభిషేక్ సింఘ్వీతో రేవంత్ బృందం భేటీ



ఢిల్లీ, ఆగస్టు25 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప మఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఇవాళ(సోమవారం) ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం బిజీ బిజీగా ఉంది. ఢిల్లీలో పలువురిని కలిసి కీలక అంశాలపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సమావేశం అయ్యారు. సింఘ్వీతో భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు భట్టి విక్రమార్క వెల్లడించారు.. - మిగతా2లో

## బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా?



న్యూఢిల్లీ,ఆగస్ట్25 : భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్ధతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వంయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇష్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. -2లో

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు




హైదరాబాద్,ఆగస్ట్25(ఆర్ఎన్ఎ): దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.



## రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహారణ

ఢిల్లీ పోలీసులకే రోణ బాధ్యతలు అప్పగింత

న్యూఢిల్లీ,ఆగస్ట్25 : ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. 2



## భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

న్యూఢిల్లీ,ఆగస్ట్25 : భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు.- మిగతా2లో

## మోసం చేయుండలో ఇద్దరూ ఇద్దదే

ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్
హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం
తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్25 : దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ. 15లక్షలు వేస్తామని మోదీ.. - మిగతా2లో



## ఆ కేబుల్ వైర్లు తొలగించండి హైకోర్టు కీలక వ్యాఖ్యలు

2



## దేశవ్యాప్తంగా 14 మంది హైకోర్టు జడ్జిల బదిలీ

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీచేస్తాం

-మొదటిపేజీ **తరువాయి :** ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అభిషేక్ సింఘ్వీతో రేవంత్ బృందం భేటీ

-మొదటిపేజీ **తరువాయి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వీతో కాంగ్రెస్ మంత్రులు సమావేశం అయ్యారు. మంత్రుల బృందం, సీనియర్ నాయకులతో కలిసి అభిషేక్ మను సింఘ్వీతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. దేశంలోని అత్యున్నతమైన న్యాయ కోవిదుల ఆలోచనలు తీసుకొని బీసీ రిజర్వేషన్లపై ముందుకు వెళ్లాలని భావిస్తున్నామని తెలిపారు. అన్ని వివరాలు అభిషేక్ మనుసింఘ్వీకి వివరించామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అభిషేక్ మనుసింఘ్వీ మాకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. ఈ నెల 29వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో తమ నివేదికను కేబినెట్ ముందు పెడతామని వెల్లడించారు. అలాగే కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమ్యారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కోశాధికారి అజయ్ మాకెన్ పాల్గొన్నారు.

## రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహరణ

-మొదటిపేజీ తరువాయి :ముఖ్యమంత్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. సీఎం రేఖ గుప్తా సివిల్ లైన్స్‌లోని 'జన్ సున్‌వాయి' కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఈ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సక్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జీ ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఆ కేబుల్ వైర్లు తొలగించండి.. హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: నగరంలోని విద్యుత్ స్తంభాలపై అమర్చిన ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపు అంశంపై ఇవాళ(సోమవారం) హైకోర్టు విచారణ చేపట్టింది. ఇటీవల రామంతాపూర్‌లో జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంతో ఈ సమస్యపై దృష్టి సారించారు అధికారులు. విచారణలో విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తేల్చారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను అధికారులు తొలగించడం ప్రారంభించారు. అయితే, అనుమతులు పొందిన కేబుళ్లను కూడా తొలగిస్తున్నారని ఎయిర్ టెల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఈ మేరకు నేడు హైకోర్టులో విచారణ జరిగింది. అనుమతి తీసుకున్నా వైర్లు తొలగిస్తున్నారని సదరు సంస్థ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. అయితే, అనుమతి పొందిన స్తంభాల వివరాలను సమర్పించాలంటూ టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం, అనుమతి లేకుండా అమర్చిన కేబుళ్లను తొలగించాలని స్పష్టం చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

## దేశవ్యాప్తంగా 14 మంది హైకోర్టు జడ్జిల బదిలీ..

న్యూఢిల్లీ, ఆగస్టు 25: దేశ వ్యాప్తంగా 14 మంది హైకోర్టు జడ్జీలను బదిలీ చేసింది సుప్రీంకోర్టు కొలీజియం. ఏపీ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులను బదిలీ చేసింది. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాన్వేంద్రనాథాయ్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ చేశారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీ. రమేష్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ చేశారు. కోల్‌కతా హైకోర్టు న్యాయమర్తి జస్టిస్ సుబేందు సమంతను కూడా ఏపీ హైకోర్టుకు బదిలీ. ఈ ముగ్గురు న్యాయమూర్తులను ఏపీ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. వీరితో పాటు దేశ వ్యాప్తంగా మరో 11 మంది న్యాయమూర్తులను వివిధ రాష్ట్రాలకు బదిలీ చేసింది సుప్రీంకోర్టు కొలీజియం.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

-మొదటిపేజీ **తరువాయి :** సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

-మొదటిపేజీ **తరువాయి :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు-కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

-మొదటిపేజీ **తరువాయి :** మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్థలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్ఎస్ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

## మోసం చేయండలో ఇద్దరూ ఇద్దదే

-మొదటిపేజీ తరువాయి :

రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై వగ వట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

న్యూఢిల్లీ,ఆగస్ట్25: ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష। ఆసస।ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

## భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

-మొదటిపేజీ తరువాయి :

ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు. 2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు.

గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు.లచర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మనోజ్ గౌడ్ జన్మదిన సందర్భంగా గ్యాస్ సిలిండర్ అందజేత

పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు25 ఆడిచర్ల రమేష్ (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన న్యాతరి పద్మ - అంజయ్య కు ఐతరాజుపల్లి మాజీ వార్డు సభ్యులు మడ్డి సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మడ్డి సాయి కిషోర్ మాట్లాడుతూ,వర్షాలు పడితే వంట కూడా చేయని పరిస్థితుల్లో ఉన్న ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులకు మనోజ్ గౌడ్ జన్మదిన



సందర్భంగా వారికి గ్యాస్ కనెక్షన్ సిలిండర్ అందజేసేందుకు సహకరించినందుకు వారికి మా గ్రామ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ మరింత ధైర్యాన్ని అందజేయాలని కోరుకుంటూ మనోజ్ కు మరొకసారి మా గ్రామ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో కల్వల మధుకర్,రాయిల్ల రాజు,ఈర్ల కార్తీక్,ఆకుల అనిల్, కల్వల అవినాష్,ఈర్ల అమరేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పీసీసీ ప్రెసిడెంట్ దిష్టిబొమ్మ దహనం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 25

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ...పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది ప్రజా హిత యాత్ర....పిచ్చి యాత్ర. “కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర”. జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్ధం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి. పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే. మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే. ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి. హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా? గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? భైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా? 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై



దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ గారు, బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్ దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం.

బండి సంజయ్ గారు ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు. 1.కరీంనగర్ నుండి వరంగల్ వరకు 4 లేన్ విస్తరణ కోసం ....రూ.2,146 కోట్ల 86 లక్షలు. 2.ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం... రూ.578 కోట్ల 85 లక్షలు తెచ్చిండు 3. ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండు. 4.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం..రూ.154 కోట్ల 74 లక్షలు 5. %జ=×ఖీ% (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్లకుపైగా తెచ్చిండు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు తెచ్చిండు. 7.శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హెూదా తీసుకొచ్చిండు. 8.ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హెూదా తెచ్చిండు. 9.కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండు 10. రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించిండు. 11.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడు. 12.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు...నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో... కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి. 13. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులిచ్చినం. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం... రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడు... బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది? తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా. దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా? నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే... బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు? తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? ... సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ గారిని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హేచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,సీనియర్ నాయకులు బద్రి సత్యం,గాందారి శ్రీను, బీజేవైఎం మండల అధ్యక్షులు అరె శివ,ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,ఉపాధ్యక్షులు అల్గోట్, దండిక లింగం,ప్రమోద్,కోశాధికారి వొడ్డాటి సునీల్,కల్లెడ ప్రసాద్,మల్యాల శ్రీకర్,మామిడిపెల్లి ప్రవీణ్,అన్నం మహేష్,సాయిరెడ్డి, సాంతారం పాల్గొన్నారు.

# మండలం లో గణేష్ ఉత్సవాల కార్యాచరణ ఖరారు

వాంకిడి ,ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు రెండు రోజుల్లో గల్లీ గల్లీలో సందడి మొదలు కానుంది. ఈనెల 27 మండల కేంద్రములో జరగనున్న వినాయక చవితి తో గణేష్ ఉత్సవాల హంగామా షురూ కానుంది. కాగా గత మూడు వారాల నుంచి అనేక ప్రాంతాల్లో తయారవుతున్న వినాయక విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి. వినాయక చవితికి ముందే గణేశుని తీసుకొని వచ్చి,గణేష్ మండలి నిర్వహకులు మండపాలను తీరొక రీతిలో అలంకరించి , గణేష్ ఉత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సిద్ధం అవుతున్నారు.మండల కేంద్రంలోని తెలంగాణా గణేష్ మండలి తమ కార్యాచరణను ముందుగానే ప్రకటించారు. 2025 గణేష్ ఉత్సవాలలో భాగంగా 27 వ తేదీ బుధవారం వినాయక చవితి సాయంత్రం 5 గంటలకు పూజ కార్యక్రమం, 2వ తేదీ మంగళవారం మండలి వారి ఆధ్వర్యం లో మహా అన్నదాన వితరణ కార్యక్రమం మరియు 5వ తేదీ శుక్రవారం రోజున వినాయక నిమజ్జనం కార్యక్రమం జరుగుతుందని తెలంగాణ గణేష్ మండలి కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పేకాట రాయుళ్ళ అరెస్టు

వాంకిడి ,ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం లోని ఖమాన గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 5మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 10,820 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుర్గం మహేందర్ తెలిపారు. మండలం లో పేకాట ఆడే వాళ్ళను , అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం తో అణచి వేస్తామని ఎస్సై దుర్గం మహేందర్ హెచ్చరించారు.

# ఆర్థిక సహాయాన్ని అందించిన

-మన పంతుల్ తండా సార్లు

అక్కన్నపేట మండల్.. తెలంగాణ పత్రిక.025



ఇటీవల పంతులు తండా గ్రామపంచాయతీ మండల్ అక్కన్నపేట జిల్లా సిద్దిపేట లోని విద్యుత్ షాక్ సర్క్యూట్ తో మరణించిన బానోతు కిచ్చు నాయక్ s/o తార్యా నాయక్ దుబ్బ తండ నివాసి వారిక కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగినది rs 20000/- రూపాయలు మరియు బియ్యము అందజేయుటలో మన పంతులు తండా ఉద్యోగస్తులు యువకులు ముందుకొచ్చి అందరూ కలిసి 20000 రూపాయలు బానోతు కిచ్చు నాయక్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

## ఫోటోగ్రఫీ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక





భిక్నూర్, ఆగస్ట్ 25 ( తెలంగాణ పత్రిక )

భిక్నూర్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక అందరి సభ్యుల సమక్షంలో మాసుపల్లి పోచమ్మ ఆలయ ఆవరణలో జరిగింది. అధ్యక్షునిగా దూదేకుల షమీర్, కార్యదర్శి రామగాళ్ల బాబు, క్యాషియర్గా బూర్ల శ్రావణ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే గౌరవ సలహాదారులుగా బత్తుల భిక్షపతి, గౌరవ అధ్యక్షులుగా ఉప్పరి లింబాద్రి ఉపాధ్యక్షునిగా %ఎష్ట్ర% జనార్దన్, ఉపకార్యదర్శి బండమీద రాజు, కో క్యాషియర్ రామగాళ్ల వంశీ, పి అర్ ఓ మిద్దె లోకేష్ లను బాడీగా ఎన్నుకోవడం జరిగింది మరియు ఇట్టి కార్యక్రమం లో భిక్నూర్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫీ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్ల విజ్ఞప్తి



కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 25 ( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్లు మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి యొక్క కమిషన్ రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆర్థికంగా పలు రకాల సమస్యలు వేధిస్తున్నాయని తక్షణమే వారికి రావలసిన కమిషన్ ఇప్పించగలరని అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 5000 రూపాయలు గౌరవ వేతనం అలాగే క్వింటాలకు 300 రూపాయలు కమిషన్ ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే కమిషన్, కేంద్ర ప్రభుత్వ విచ్చే కమిషన్ వేరువేరుగా ఇవ్వకుండా గతంలో ఇచ్చిన విధంగా రెండు ఒకేసారి డీలర్లకు చెల్లించాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు. కామారెడ్డి పట్టణ కేంద్ర తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అధ్యక్షులు లద్దూరి లక్ష్మీ యాదవ్. ప్రధాన కార్యదర్శి వై సంతోష్ రావు మిగతా సభ్యులు గౌరిశెట్టి రాజు పరిగి జనార్దన్ రెడ్డి అన్నం ప్రభాకర్ రామచందర్ పబ్బని శంకర్ తదితరులు పాల్గొన్నారు.ద

## గంగాధర తహసిల్దార్ గా అంబటి రజిత బాధ్యతలు స్వీకారం

చొప్పదండి నియుజకవర్గం ఆగష్టు 25:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గంగాధర తహసిల్దార్ గా అంబటి రజిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటి తహసిల్దార్ కళావతి, రెవెన్యు ఇన్స్పెక్టర్ లు సంతోష్ రజినీకాంత్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పులా మొక్క అందించి స్వాగతం పలికారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ కార్యాలయం లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పర్శికరమే లక్షంగా పని చేస్తామని స్పష్టం చేసారు. కార్యాలయంలో ఎలాంటి పని ఉన్న రైతులు నేరుగా వచ్చి పనిని పూర్తి చేసుకోవాలి పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రేషన్ డీలర్లకు కమిషన్ పాత పద్ధతిలోనే ఇవ్వాలని ఆర్ఐ,జీవన్ కు వినతి పత్రం అందజేశారు



గొల్లపల్లి ఆగస్టు 25తెలంగాణ పత్రిక

రాష్ట్ర రేషన్ కార్డు డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమిషన్ రాలేక అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నాము డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర 17. 200 మంది రేషన్ డీలర్లు కలరు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెలవారి రేషన్ బియ్యం పంపిణీ చేసిన తర్వాత 2025 జూన్ జూలై మరియు ఆగస్టు మూడు నెలల రేషన్ బియ్యము ప్రజలకు ప్రభుత్వ ఆదేశాలమేరకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేపట్టాం ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ కార్డు డీలర్లకు కమిషన్ విడుదల చేయలేదు నెల కమిషన్ ఆన్లైన్లోనే డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లమైనఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అప్పుల పాలవుతున్నాము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రేషన్ కార్డు డీలర్లకు ఇచ్చే కమిషన్ వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలోనే రాష్ట్ర ప్రభుత్వ కలసి హలో డీలర్లకు కమిషన్ ఒకేసారి వారి వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు నర్సాపురం రవీందర్, కార్యదర్శి విజయ్, రేషన్ డీలర్ గాజేంగి సత్తయ్య ,బుర్ర ఆంజనేయులు, పెద్ది సాంబయ్య, మల్లారెడ్డి, గంగయ్య, రమేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రెండు దరఖాస్తులు తాసిల్దార్ ఆశ జ్యోతి

సంగారెడ్డి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...




సంగారెడ్డి జిల్లా రాయికోడు మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తాసిల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ, రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు.

## భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1000 మట్టి విగ్రహాలు పంపిణీ

భిక్నూర్, ఆగస్ట్ 25 ( తెలంగాణ పత్రిక )



బిక్కనూరు పట్టణ కేంద్రంలో భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1000 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నీటిని కలుషితం కాకుండా కాపాడడానికి భారతి ఫౌండేషన్ ద్వారా 1000 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేయడం చాలా ఆదర్శనీయమని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను తగ్గించుకుంటూ మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తూ పర్యావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడడం వలన నీళ్లు కలుషితమై పర్యావరణం దెబ్బతింటుందని అందుకే ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలని కోరారు. భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజబాబు గౌడ్ ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అలాగే సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు ముమ్ముందు చేయాలని రాజబాబు గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెపి సిద్ధా గౌడ్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటిపాముల లింబాద్రి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ మల్లేశం కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు గంగెల్లి మధుసూదన్ అశోక్ నాగరాజు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాలుపంచుకున్నారు.ద

## వివేకానంద నగర్లో గణపతి ఆగమన్ శోభాయాత్ర ఘనంగా ప్రారంభం

**-28వ వార్షికోత్సవం సందర్భంగా ఎస్.ఐ.సందీప్‌కు ప్రత్యేక ఆహ్వానం**

కొడిమ్యాల, ఆగస్టు 25: తెలంగాణ పత్రిక.




కొడిమ్యాల పట్టణంలో వివేకానంద నగర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి శోభాయాత్ర సందర్భంగా 28వ వార్షికోత్సవ ఆగమన్ యాత్ర సోమవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. పాత పోలీస్ స్టేషన్, మెయిన్ రోడ్, వివేకానంద నగర్, కొడిమ్యాల వద్ద ఈ కార్యక్రమం శుభారంభం అయ్యింది.ఈ సందర్భంగా స్థానిక ఎస్.ఐ.సందీప్‌ను వివేకానంద నగర్ యూత్ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికతో ఆహ్వానించి సన్మానించారు. భక్తిమయంగా సాగిన యాత్రలో పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు, యువకులు పాల్గొన్నారు. వివిధ కళాకారుల ప్రదర్శనలు, డప్పులు, శంకనాదాలతో శోభాయాత్రను మరింత వైభవంగా నిర్వహించారు.అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రతి ఏడాది సమాన ఉత్సాహంతో గణేశ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ఇది 28.వ వార్షికోత్సవం కావడం గర్వకారణం" అని పేర్కొన్నారు.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి

**-రామగుండం పోలీస్ కమిషనరేట్**

**-మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి.**

**-సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**

**-డీజే లకు అనుమతులు లేవు.**

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" ఆగస్టు 25:




గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్., నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24I7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి ఫై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ గారు హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ - ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

# కళాశాల విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేయడం నేరం

**-ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు**

**-విద్యార్థులు తోటి విద్యార్థులను వేధింపులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు**

**-భవిష్యత్తులో విద్య ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని**

**-మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,25 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ.. విద్యాసంస్థలలో ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు" అని జిల్లాఎస్పీహెచ్చరించారు.1997 నుండి అమల్లో ఉన్న "ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్" ప్రకారం ర్యాగింగ్ ఒక క్రిమినల్ నేరం.విద్యార్థులు తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు, విద్యాసంస్థల నుండి తొలగింపు, భవిష్యత్తులో విద్యా-ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. సీనియర్లు జూనియర్లను వేధించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని హెచ్చరించారు.అలాగే, విద్యాసంస్థల యాజమాన్యం పట్ల కూడా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు:ప్రతి కళాశాలలో యాంటీ-ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలి. కొత్తగా చేరిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిరంతరంగానిర్వహించాలి.విద్యార్థులు ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్నా కళాశాల యాజమాన్యనికి లేదా నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ర్యాగింగ్ అనేది విద్యార్థుల వ్యక్తిగత భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.విద్యార్థుల పిర్యాదు కోసం డయల్ 100 లేదా మెదక్ పోలీస్ కంట్రోల్ రూమ్: o91 87126 57888 గాని పిర్యాదు చేయాలి. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.మెదక్ జిల్లా ఎస్పీ తెలియజేశారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" ఆగస్టు 25:



మంచిర్యాల జిల్లా జన్నారం మండల బీసీ జేఏసీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షకు మద్దతుగా జన్నారం మండలం బీసీ నాయకులు సోమవారం జన్నారంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరహార దీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ జాగృతి సేన ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.... స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. లేదంటే బీసీ సంఘాలన్నింటినీ కలుపుకొని రాష్ట్ర వ్యా ప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మామిడి విజయ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ కదర్ల నరసయ్య ఆడపు లక్ష్మీనారాయణ గూడా అశోక్ పురుషోత్తం రావుల శంకర్ గోపి సత్యనారాయణ ఫజల్ రామన్న అంజన్న మల్లయ్య నల్ల తీగల విష్ణు ఎలుక రవి పబ్బతి రాజేష్ రంగు రాకేష్ వంగ సాయి నేరెళ్ల రాజశేఖర్ జాన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# "లైఫ్ సెల్ డయాగ్నొస్టిక్ - ఆద్య శ్రీ శాంపిల్ కలెక్షన్ సెంటర్ ప్రారంభం..

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 25:



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఎన్టీఆర్ నగర్ లో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన "లైఫ్ సెల్ డయాగ్నస్టిక్ - ఆద్య శ్రీ శాంపిల్ కలెక్షన్ సెంటర్" ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మహేందర్ నాయక్, లోహిత్ బెల్లంకొండ, సతీష్ తో కలిసి ప్రారంభించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులను మహేందర్ నాయక్, లోహిత్ బెల్లం కొండా ను కోరారు. అనంతరం నిర్వాహకులు మాజీ డిప్యూటీ మేయర్, నాయకులను, కాలనీ అసోసియేషన్ సభ్యులను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్,వైస్- ప్రెసిడెంట్ పవన్, నర్సింహా నాయక్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఉపేందర్, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు మల్లారెడ్డి, పూర్ణ, మధు,తిరుపతి, మల్లేష్, మాధవరావు, మాధవ్, రవీందర్ రెడ్డి, ప్రదీప్, బాలకోటయ్య ప్రభాకరాచారి, శంభో, జితేందర్, రామ్ పరమేష్, ఆనంద్ బెహరా, స్వామి, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నిబంధనలకు పాతర ముడుపుల జాతర

**-కట్టడాలు కూలిన అవినీతి కూలదు**
**-దుండిగల్ మున్సిపాలిటీ – అక్రమాల అడ్డా**
**-నియమాలు పక్కన – ముడుపులు ముందుకు!**
**-దుండిగల్ పాలన కాదు – ముడుపుల పాలన**
**-అనుమతి లేకుండా విస్తరిస్తున్న షెడ్లు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 25:**
దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. బౌరంపేట్ సింహపురి కాలనీలో ఎలాంటి మున్సిపల్ అనుమతి లేకుండా ఓ నిర్మాణదారుడు ఇష్టానుసారంగా షెడ్లు నిర్మిస్తునాడు. అక్రమ షెడ్లు నిర్మించడమే కాకుండా తనకు మున్సిపల్ అధికారుల అండ, నాయకుల అండ ఉందని రెచ్చిపోతున్నాడు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కాకుండా, అధికారులే ప్రోత్సాహం ఇస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. మున్సిపల్ చట్టాలు పక్కనబెట్టి, ముడుపులే ప్రధానంగా అధికారులు పనిచేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు మున్సిపల్ సిబ్బందిని సంప్రదిస్తే సరిపోతుందన్నది స్థానికంగా వస్తున్న ఆరోపణలు. అనుమతులు లేకపోయినా నిర్మాణాలు నిరభ్యంతరంగా కొనసాగుతున్నాయి.

**అక్రమ షెడ్లతో ఎన్నో సమస్యలు**
అక్రమ షెడ్ల వల్ల స్థానిక ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. తీవ్ర మైన కాలుష్యం, ప్లాస్టిక్ రీసైక్లింగ్, వర్క్‌షాప్‌లు, గోదాముల వల్ల గాలి కాలుష్యం అయ్యే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలు ట్రక్కులు, లారీలు రోడ్లపై



నిలిపివేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది అన్నారు. భద్రతా ముప్పు అగ్నిప్రమాదాలు, దొంగతనాలు సంభవించే ప్రమాదం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పేద ప్రజల ఇంటికి అనుమతి తీసుకోవడానికి నెలలు పడుతుంది. పన్నులు చెల్లించాలి, డాక్యుమెంట్లు ఇవ్వాలి. అన్నీ సక్రమంగా ఉన్నా ఏదో ఒక మెలిక పెట్టి నెలలు తిప్పుకుంటారు. కానీ అక్రమంగా షెడ్లు కట్టే వాళ్లు ముడుపు ఇస్తే చాలు రెండు మూడు రోజుల్లోనే పనులు పూర్తవుతాయి. ఇది ఎంతవరకు సమంజసమని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు.

**అధికారుల మౌనమా – లేక సహకారమా?**
ఫిర్యాదులు చేసినా, మీడియాలో వార్తలు వచ్చినా అధికారులు ఒకసారి నోటీసులు ఇవ్వడం తప్ప ఇంకేం చేయడం లేదు. తరువాత ఫైళ్లు మాయమవుతాయి. కారణం? మధ్యలో జరిగే ముడుపుల లావాదేవీలు. ఈ వ్యవస్థలో అధికారులు మాత్రమే కాదు, స్థానిక రాజకీయ నేతల మద్దతు కూడా ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు కోసం, వ్యాపారుల



సహకారం కోసం నేతలు కూడా మౌనంగా ఈ అక్రమాలకు కవచం కల్పిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి.

**“”నిపుణులు హెచ్చరికలు.””**
అక్రమ షెడ్లతో అనేక ప్రమాదాలు జరుగుతాయని, దుండిగల్‌లో నియంత్రణ లేకుండా పెరుగుతున్న అక్రమ షెడ్లు రాబోయే కాలంలో పర్యావరణాన్ని పూర్తిగా దెబ్బతీసే ప్రమాదముందన్నారు. అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం పెరిగి స్థానిక జనావాసాలకు పలు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు.

**అక్రమాలపై చర్యలు తీసుకోవాలి... ప్రజల డిమాండ్**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ షెడ్లు, అనుమతి లేని నిర్మాణాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయని, ముడుపులు అందితే చాలు అన్న విధానం అధికార వ్యవస్థల బలపడుతుందన్నారు. అన్ని అక్రమ షెడ్లను కూల్చివేసి మున్సిపల్ సిబ్బందిపై, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 25:**
జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆర్.క్రిష్ణ కుమార్ గౌడ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బ్యాంక్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, కార్యవర్గ



సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మౌలిక వసతులను కల్పనలో బ్యాంక్ కాలనీతో పాటు జీడిమెట్ల డివిజన్ లోని ఇతర కాలనీలలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉంటే పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.సర్వేశ్వర్ రావు, జి.జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు జీ.మల్లేష్, రమేష్, జనరల్ సెక్రటరీ క్రిష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, నిర్వాహకులు బసంత్, శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శ్రీధర్, పెంటయ్య, బాలయ్య, సురేష్, రాజేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు రావలసిన ఐదు నెలల కమిషన్ నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విడుదల చేయాలి

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వెల్దుర్తి మండల రేషన్ డీలర్ల డిమాండ్**

**వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,25 (తెలంగాణ పత్రిక):**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రేషన్ డీలర్లు తమ సమస్యలపై సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. తమకు రావలసిన ఐదు నెలల రేషన్ కమిషన్ నిధులు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమకు రావలసిన ఐదు నెలల



కమిషన్ నిధులు విడుదల చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ కు రేషన్ డీలర్లు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డీలర్లు కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని డీలర్లు డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని రేషన్ డీలర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారుఈ కార్యక్రమంలో నాగరాజు, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ కొత్త నందు ,మరియు మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# 100 కోట్ల విలువైన భూమికి విముక్తి







**-జూబ్లీహిల్స్‌లో 2 వేల గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా...**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్25తెలంగాణ పత్రిక :**
జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలో ప్రధాన రహదారికి ఆనుకుని ఆక్రమణలకు గురైన భూమిని హైడ్రా కాపాడింది.2 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ దాదాపు రూ.100 కోట్లవరకూ ఉంటుంది. రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది.జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లే ఔట్ ప్రకారం ప్రజా అవసరాలకు ఉద్దేశించినది.అయితే పిల్లా సత్యనారాయణ అనే వ్యక్తి ఆక్రమించి ఫేక్ ఇంటి నంబరు క్రియేట్ చేసి అందులో నర్సరీ నడుపుతున్నాడు.ఈయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లో కేసు కూడా నమోదైంది. జీహెచ్ ఎంసీ పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తప్పుదోవ పట్టించి స్టేటస్‌కో కూడా తెచ్చుకున్నాడు.స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు, నర్సరీ నడపరాదు.కాని అక్కడ అనుమతి లేని షెడ్డుల నిర్మాణాలు,నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు..

**-ప్రజావాణిలో ఫిర్యాదు మేరకు..**
జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది.హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టారు.లే ఔట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు.నర్సరీ నడుపుతున్న సత్యనారాయణ కు నోటీసులు హైడ్రా ఇచ్చింది.ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది.గతంలోఉన్న స్టేటస్ కోను కూడా కొట్టేసి,హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతిచ్చింది.కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది.నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి,అక్కడ షెడ్డులతో పాటు ఆక్రమణలను తొలగించింది. దీంతో 2000 గజాల స్థలంలో హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు పెట్టింది.జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు రవీంద్రనాద్‌తో పాటు పాలకమండలి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయపోరాటం ఫలించిందని పేర్కొన్నారు. రూ. వంద కోట్ల ల్యాండ్ ను కబ్జా దారుల నుంచి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి,హైడ్రా కమిషనర్ రంగనాద్ తో పాటు జీహెచ్ఎంసీ అధికారులకు సొసైటీ ప్రెసిడెంట్ తో పాటు పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## మహిళల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్‌పల్లి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)**
మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేలా కృషి చేస్తున్నామని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ చెరకు కుమారస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో సుమారు 25 మంది మహిళలకు సోమవారం కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించామని, ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించి వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ 114 డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**సంగారెడ్డి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సోమవారం కార్యాలయంలో ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏడాది 5వేల విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం అనేది ప్రశంసించారు ఐదు వేలు మట్టి విగ్రహాలను సమస్త వారు అందజేయడం చాలా పెద్ద పని అని ఇలాంటప్పుడు అందరూ మట్టి విగ్రహాలని వాడాలని ఏ కాలుష్యతమైన మట్టి విగ్రహాలను వాడితేనే బాగుంటుందని ఆమె తెలిపారు. ఎవరికి కావాల్సిన మట్టి విగ్రహాలు కలెక్టర్ ఆఫీస్ కి వచ్చి తీసుకెళ్లాలని ఆమె సూచించారు ప్యారిస్ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకూడదని ఎట్టి పరిస్థితుల్లో మట్టి విగ్రహాలని ఇండ్లలో పెట్టుకొని పూజించాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి మాయలు సంస్థ అధ్యక్షులు అనంత కిషన్ తో పాజి, మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, సంస్థ వ్యవస్థాపకులు తోపాజీ అనంత కిషన్ పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 25 ( తెలంగాణ పత్రిక )**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గడ్డం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని, తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్

**(తెలంగాణ పత్రిక )ఆగస్టు 25**



సంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 35 ఫిర్యాదులు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ ఓ పద్మజ రాణి , లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## నారాయణఖేడ్ రైతుల మహాధర్నకు బయలుదేరిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో నిర్వహిస్తున్న రైతు మహాధర్నకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బి ఆర్ ఎస్ నాయకులు సోమవారం క్యాంపు కార్యాలయం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలు 6 గ్యారంటీలు అమలు చేయక మొదలై అన్ని చేశామని కొమ్ములు వచ్చాయని ఎల్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకని ఆయన యదేవ చేశారు. ప్రభుత్వము మోసపూరిత ప్రభుత్వమని అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము రైతులను మోసం చేస్తుందని ఎమ్మెల్యే తెలపడంతో రైతులందరూ కూడా రావాలని సంగారెడ్డి జిల్లా నుంచి అందరూ నారాయణఖేడ్ మహాధర్నాలో పాల్గొని రైతు నాయకుల చేస్తున్నటువంటి ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే చెప్పినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని ప్రతి ఒక్క యువకుడు ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సింలు పాల్గొని వెళ్లడం జరిగినది.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి

– టీయూడబ్ల్యూజే (ఐజెయు) ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన మండల పాత్రికేయులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):



మండలంలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని మండలంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ నిత్యం సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అర్హులైన ప్రతీ పాత్రికేయునికి అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా వివిధ పత్రికల్లో పని చేస్తున్న మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె(ఐజెయూ) మండల ప్రధాన కార్యదర్శి సవిన్ కుమార్, రమేష్, రవి, షాహిద్, నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ గేమ్స్ ఎంఈఓ మానేయ

(తెలంగాణ పత్రిక )ఆగస్టు 25రాయకోడ్,



రాయకోడ్ మండల పరిధిలో మండల స్థాయి ఎస్జీఎఫ్ గేమ్స్ ఈ నెల 29 మరియు 30 తేదీలలో జెడ్పిహెచ్ఎస్ రాయకోడ్ పాఠశాలలో నిర్వహించబడనున్నాయి అని మండల విద్యాశాఖాధికారి శ్రీ టి. మనయ్య గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అండర్-14 మరియు అండర్-17 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ గేమ్స్ బాలురు, బాలికల విభాగాలలో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అండర్-14 పోటీలలో పాల్గొనదలచిన వారు 01-01-2012 లేదా ఆ తరువాత జన్మించినవారై ఉండాలి. అండర్-17 పోటీలలో పాల్గొనదలచిన వారు 01-01-2009 లేదా ఆ తరువాత జన్మించినవారై ఉండాలి. పోటీలలో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా బోనాఫైడ్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీడీలు, హెడ్ మాస్టర్లు, టీచర్లు సమావేశమై, గేమ్స్ విజయవంతం కావడానికి అవసరమైన సూచనలు అందించారని ఎంఈఓ తెలిపారు.

## విద్యార్థులకు మండల స్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పోటీల నిర్వహణ..

-మండల విద్యాధికారిణి శోభారాణి..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 25 ( తెలంగాణ పత్రిక).



కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారీ ఆదేశాల ప్రకారం మండల స్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పోటీలు జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక నందు హై స్కూల్ పి. అశోక్ రెడ్డి మండల విద్యాధికారిణి శోభారాణి ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగినది. పోటీల అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ బాగుంటే మంచి మార్కులు సాధించుకునే అవకాశం ఉంటుంది అన్నారు. మండలం లోని 10 మంది విద్యార్థులు హైస్కూల్ విద్య నుండి ముగ్గురు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థుల చొప్పున 30 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మండల స్థాయి లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందినవారు సెప్టెంబర్ 7 వ తేదీన జిల్లా స్థాయిలో8 జరిగే పోటీలలో పాల్గొంటారు. ఇందులు ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్స్ వెంకట్రాజయ్య,రాజు,సత్యనారాయణ, ఉమ్మారెడ్డి, రాజశేఖర్, గంగరాజు, స్వప్న, మండల స్థాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

-రైతులను నిట్టనిలువున దోపిడీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 25 ( తెలంగాణ పత్రిక)





తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు సమస్యలపై బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు సోమవారం బిజెపి పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ఆధ్వర్యంలో పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య కి వినతి పత్రం సమర్పించారు. తదుపరి బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతుల కోసం అనేక అంశాలను చేర్చడం జరిగింది కానీ ఇంతవరకు ఏ ఒక్క అంశాన్ని కూడా పరిష్కరించలేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు సమస్యల కోసం వారి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు రెండు లక్షలు రెండు లక్షల పైబడిన క్రాప్ లో ఉన్నటువంటి ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పడం జరిగిందని. కానీ ఇంత వరకు రైతు రుణమాఫీ కేవలం సగం మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందని ఇంక చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని రెండు లక్షల పైబడిన వారికి కూడా రుణమాఫీ చేయాలేదన్నారు ఎన్నికల ముందేమో రుణమాఫీ కోసం రేషన్ కార్డు పరిగణలోకి తీసుకోమన్నారు. కానీ గద్దెనెక్కక రేషన్ కార్డ్ పరిగణలోకి తీసుకొని ఫ్యామిలీ లో ఇద్దరు ముగ్గురు పై క్రాప్ లోన్ ఉంటే వారి రుణం మొత్తం కలిపి రెండు లక్షల పైగా లెక్కలోకి తీసుకొని చాలామంది రైతులకు రుణమాఫీ చెయ్యలేదన్నారు . వెంటనే రుణమాఫీ కానీ రైతులకు రేషన్ కార్డు పరిగణలో తీసుకొని రైతు కుటుంబాల రుణమాఫీ చేయాలని మేము బిజెపి తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు పెద్దపల్లి లో జరిగిన సభలో ముఖ్యమంత్రి ఏసంగి క్రాప్ కూడా సన్న వడ్లకి రైతు బోనస్ ఇస్తా మన్నారు. కానీ ఏ సంగీ కోతలు జరిగి వడ్లు అమ్ముకొని దాదాపు మూడు నెలలు దాటి పోయిన కానీ ఇంతవరకు ఏ ఒక్క రైతు కూడా సన్నపు వడ్లకు బోనస్ ఇవ్వలేదని రైతులకు బోనస్ ఇవ్వాలని 2023 అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి కౌలు రైతుకు ఎకరానికి ?7,500 చొప్పున, సంవత్సరానికి రెండు సీజన్లకు (ఖరీఫ్ %డ% రబీ) కలిపి ?15,000 ఇస్తామని వారు వారి మేనిఫెస్టోలో పెట్టారని. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేసిన పాపాన పోలేదని ఈ రాష్ట్ర ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ప్రతి కౌలురైతుకు సాహాయం చేయాలని రైతు కూలీలకు “ఇందిరమ్మ ఆత్మీయ పథకం కింద 12,000 ఆర్థిక సాయం చేస్తమన్నారు. ఏ ఒక్క రైతు కూలికి 12,000 ఆర్థిక సహాయం చేయాలేదని. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ప్రతి రైతు కూలికి ఆర్థిక సహాయం చేయాలని. లేనిపక్షంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను మంత్రులను నాయకులను రోడ్లపై తిరగకుండా ఎక్కడికి అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్ కారంగుల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, వల్లే తిరుపతి, సబ్బు మల్లయ్య, మెడగొని శివయ్య, పడాల శ్రీధర్ మామిడి ఉమేష్ గుడ్ల సతీష్ సిరిసేటి కృష్ణమోహన్ అంజి రెండ్ల వేణు బోదాసు అంజి బొడ్డుపల్లి కుమార్ ముంజ రాజేంద్రప్రసాద్ గాదాసి సతీష్ పోగుల రాజు నక్క శ్రీనివాస్ కనకట్ల స్వామి సందన వేన తిరుపతి ఈదునూరి రవి ఈదునూరి దేవయ్య విలాసాగరం కిరణ్ ముక్కెర తిరుపతి హరీష్ కొప్పుల లక్ష్మణ్ యాదవ్శశి కుమార్ మహేందర్ కొమ్మ కుమార్ కొమ్మ కరుణాకర్ ఇటికల మహేందర్ రాకేష్ బుర్ర సదానందం అజయ్ నాయక్ బండారి రాజేందర్ ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పట్ల దృష్టి పెట్టాలి

-బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టు వెంకటేశ్వరరావు

కొత్తగూడెం ఆర్సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు. కొట్టి వెంకటేశ్వర ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏవో కి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ,బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు,మరియు కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు, ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నెలకొన్న యూరియా కొరత పట్ల దృష్టి పెట్టి రాష్ట్రంలోని రైతులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల తిరుగుబాటు తప్పదని కొట్టి వెంకటేశ్వరరావు గారు తెలియజేస్తూ లక్ష్మీదేవి పల్లి రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఏవో కి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రైతు సంఘం నాయకులు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, బట్టు కనకరాజు, బానోత్ శ్రీకాంత్ నాయక్, చిర్రా వెంకన్న, తరాల మహేష్, లావుడియా వెంకటేష్, బద్రు ,భానోత్ రవి ,పొగాకు వెంకటేశ్వర్లు ,మాలోత్ రాజు ,కొంపల్లి వెంకన్న పరిపూర్ణ చారి, తరాల దాము, జక్కుల శీను, మాలోతు రాజు, లాల్ తండ శీను, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్ ,తాడూరి రజాక్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, కోట రాంబాబు గోనె సురేష్ తంబళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పితామహులు బిపి మండల్ కి జయంతి శుభాకాంక్షలు

-తెలియజేసిన తెలంగాణ జన సమితి పార్టీ,రాష్ట్ర కార్యదర్శి, మల్లెల రామనాథం

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బీసీ రిజర్వేషన్ పితామహులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి ,మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వర ప్రసాద్ మండల్ కి జన్మదినం సందర్భంగా ఈరోజు తెలంగాణ జన సమితి పార్టీ తరపున ఘనమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం . ఈ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆకలి అవమానం లేని జీవితం కావాలి,అని ఆత్మగౌరవంతో అందరు బతకాలని సామాజిక అసమానతలను నిర్మూలించడానికి 50% జనాలకు పైబడి ఉన్న బీసీలు అభివృద్ధి చెందకుండా ఈ దేశం అభివృద్ధి కాదని అందుకు వారికి రిజర్వేషన్లను కల్పించాలని భారత రాజ్యాంగము కల్పించిన అవకాశాలను ఎన్నో కుట్రలతో కుతంత్రాలతో శాస్త్రీయ విధానము లేదని రకరకాల కారణాలతో కోర్టులు కొట్టివేసిన ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకబడ్డ వర్గానికి చెందినటువంటి బిడ్డగా తన సమాజం అభివృద్ధి కావాలని తపనతో దేశవ్యాప్తంగా పర్యటనలు చేసి తన శక్తి యుక్తులతో శాస్త్రీయమైన విధానంతో బీసీలకు 40 రకాల సిఫారసులు చేసి మండల కమిషన్ ద్వారా రిజర్వేషన్లు కల్పించుటకు రిపోర్ట్ ఇచ్చిన మహానీయుడు బిందెశ్వర్ ప్రసాద్ మండల్ గారు బీసీల ఆరాధ్యుడైన ఆ మహానీయుడు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా నేడు బీసీలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి . ఆ మహనీయుడికి మరోసారి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు తిప్పన సిద్ధులు, జిల్లా కార్యదర్శి పగడాల కర్ణాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సురకంటి ప్రభాకర్ , మూల నాగిరెడ్డి పుల్లయ్య, నాగేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించారు. ఒక కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి

-రాష్ట్రంలో యూరియా కొరతను తగ్గించాలి

-చెప్పులను లైన్లో పెట్టే విదంగా చేసి రైతులను ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు బుద్ధి చెప్పాలి

-కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం రైతు వేదిక దగ్గర వినతి పత్రం అందజేసి మాట్లాడుతు,రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను తగ్గించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైతు వేదిక ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కరుణామయి, ఏఈఓ అనూషలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు యూరియా పంపిణీ చేయలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలన్నారు. వ్యవసాయ సీజన్లో యూరియా పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. చెప్పులను లైన్లో పెట్టి రైతులు రాత్రింబవళ్లు సొసైటీ కేంద్రాల ఎదుట పడికాపులు కాస్తున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ.. కాలం వెళ్ళదీస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు ప్రసాద్, తొగర్ రాజశేఖర్,రామిళ్ల మధు,సూరిబాబు, మొయినుద్దీన్ , అన్వర్,గోబ్రియా, సాంగు, పూర్ణచందర్,అశోక్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఉపకార వేతనాలు ప్రభుత్వ బిక్ష కాదు అది మాహక్కు

-ఫీజు రీఎంబర్సుమెంటు విడుదల చేయాలి..

-ఏబివిపి జిల్లా కన్వీనర్ రాజశేఖర్..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 25 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)




పెండింగులో ఉన్న ఫీజు రీఎంబర్సుమెంటు స్కాలరుషిప్పులు వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ, ఉపకారవేతనాలు ప్రభుత్వ బిక్షకాదని అది విద్యార్థుల హక్కని స్పష్టం చేశారు.ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వం కూడా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్ర విమర్శలు చేశారు.రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు పెండింగులో ఉండటంవల్ల పేద విద్యార్థులు ఉన్నతవిద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని భర్తీ చేయాలని అన్నారు.విద్యార్థుల తిరోగమనానికి,విద్యావ్యవస్థ భ్రష్టు పట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ధ్వజమెత్తారు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి తన సీటును కాపాడుకోవడం కోసం ఢిల్లీ పర్యటనలు చేస్తున్నాడే తప్పా, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కేవలం హామీల పేరుమీద, ఉచితాల పేరుమీద ప్రజలను,విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి సిగ్గులేకుండా పరిపాలన కొనసాగిస్తున్నాడని ఆగ్రహించారు.విద్యాశాఖను తనదగ్గరే పెట్టుకొని విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలను గుర్తు చేస్తూ, మహిళలకు స్కూటీలు, విద్యాభరోసా హామీలు ఏమయ్యాయని రాజశేఖర్ ప్రశ్నించారు.తక్షణమే ఫీజు రీఎంబర్సుమెంటు, ఉపకారవేతనాలు విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి ప్రజాభవనాన్ని ముట్టడిస్తామని రాజశేఖర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అజయ్, నాయకులు అరవింద్,అభి,నగేశ్ సోను,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్న బడా బాబులకు మద్దతు తెలుపుతున్న అధికారులు

-ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను అమలు చేయాలి

-గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,లావుడియా ప్రసాద్ నాయక్ డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ,ఏజెన్సీ ఏరియాలో గిరిజన చట్టాలను అధికారులు తొందర తొక్కుతున్నారని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఫిర్యాదు చేశారు. పీసా గ్రామసభ తీర్మానం లేకుండానే లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో అక్రమంగా జి ం3, జి ం4 బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారని చెప్పారు. చట్ట విరుద్ధంగా నిర్మించుకున్న ఇళ్ల నిర్మాణాలకు పంచాయతీ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించడం, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా బహుళ నిర్మాణాలు చేపట్టిన బడా బాబులకు అధికారులు కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. చట్ట ఉల్లంఘన పై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. గిరిజనుల రక్షణ కోసం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి 1/56, 1/70, %తీ/ష%, పీసా-1996, 2018 పంచాయితీరాజ్ మొదలైన చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇన్ని చట్టాలు ఉన్న అవి అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాల అమలుకు ప్రత్యేక కమిటీ వేయాలని కలెక్టర్ ను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించిన వారి వివరాలను పొందుపరచడం జరిగిందన్నారు. ( ఆర్ సి . నెంబర్. ఆర్ టి ఐ /28/2025, తేదీ: 22.04.2025 పౌర సహాయ సమాచార అధికారి - పంచాయితీ కార్యదర్శి, విద్యానగర్ కాలనీ వారు జీవీ మాల్ సమీపంలోని ఎస్ కే టి, అపార్టుమెంట్ నిర్మాణముల విషయమై ఇచ్చిన సమాచారం) విద్యానగర్ కాలనీ బఫర్ జోన్లో కూడా జి ం4 నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్ విద్యార్థి భాగం రాష్ట్ర కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్ జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్ బోడా మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు,

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రతీక్ ఫౌండేషన్ లక్ష్యం








- హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్ లకు దీటుగా నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్కోపీ ఆపరేషన్లు

-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- కోటి రూ...వ్యయంతో లాప్రోస్కోపిక్ యూనిట్ ను ప్రారంభించిన- పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 25:

ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్ ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించగా, రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ పద్మ విభూషణ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అదనాతన వైద్య సదుపాయాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభించడం సంతోషమని అన్నారు.నల్గొండ జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకుగాను గతం నుండి తాను కృషి చేస్తున్నానని, సంవత్సరంలోపే ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాలను సైతం కట్టిస్తున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల చిన్న చిన్న ఆపరేషన్లను ఇక్కడే నిర్వహించే విధంగా, పేదవారికి మేలు చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని, పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఏఐజి ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ శిక్షణ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిజిహెచ్ కు వెళ్లేందుకు గాను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. పద్మ విభూషణ్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక, ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అభినందించారు. దీని ద్వారా పేద ప్రజలు వివిధ రకాల శస్త్ర చికిత్సల కు హైదరాబాదు కు వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు. తన తండ్రి ఆశయం మేరకు పేద ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, వైద్య విద్యార్థులకు శిక్షణ, పరిశోధన వంటి వాటిలో తాను కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే ఏఐజి ఆసుపత్రిని స్థాపించడం జరిగిందని తెలిపారు.జీవితంలో అందరికీ అవకాశాలు వస్తాయని, వాటిని అందిపుచ్చుకున్న వారే ముందుకు వెళ్తారని తెలిపారు. ఏఐజి అనేది ఆస్పత్రి మాత్రమే కాదని, ఇది పరిశోధనా కేంద్రం అని ,ఇక్కడ ఇంటర్న్షిప్ తో పాటు, వివిధ రకాల పరిశోధనలు చేసే విద్యార్థులు సైతం ఉన్నారని చెప్పారు.కాబోయే డాక్టర్లు ఎంబీబీఎస్ పూర్తి అయిన తర్వాత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కృషి చేయాలని చెప్పారు. ముఖ్యంగా వైద్యులు 3 హెచ్ లు, 3 క్ లు కలిగి ఉండాలని హానెస్టీ, హ్యూమిలిటీ, హార్డ్ వర్క్, అలాగే కంపేషన్,కమ్యూనికేషన్, కమిట్మెంట్ లు కలిగి ఉండాలని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ వైద్యశాల కళాశాల విద్యార్థులు ఏ ఐ జి ఆసుపత్రిలో ఇంటర్న్షిప్ చేసేందుకు నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.మరో గ్యాస్ ఎంట్రాలజిస్టు డాక్టర్ జి వి రావు మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల చాలా బాగుందని అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు.దీనివల్ల ఎన్నో సర్జరీలు పెరిగే అవకాశం ఉందని ,అంతేకాక నల్గొండ చుట్టుపక్కల ప్రాంతాల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, చారిటీ నిర్వాహకులు ఎస్పి రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొండాపూర్ బొల్లం చెరువు గ్రామంలో వెదురు బొంగులతో గణేష్ మండపం ఆకర్షణగా

-కట్ట మైసమ్మ యూత్ అసోసియేషన్



కోడిమ్యాల ఆగష్టు 25: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలానికి చెందిన కొండాపూర్ గ్రామం బొల్లెం చేరువుగ్రామంలో కట్ట మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం అంగరంగ వైభవంగా ఏర్పాటైంది. ప్రత్యేకతగా, ఈ మండపాన్ని పూర్తిగా వెదురు బొంగులతో శిల్పకళను తలపించేలా అలంకరించారు.ఇది వరుసగా 14వ సంవత్సరం కావడం గమనార్హం. గణేష్ చతుర్థి సందర్భంగా ఈ మండపాన్ని ఏటా వెదురు కర్రలతో ప్రత్యేకంగా రూపొందించడం కట్ట మైసమ్మ యూత్ సభ్యులకు సంప్రదాయంగా మారింది. యువకులు, గ్రామ పెద్దల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామస్థుల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల్ని కూడా ఆకర్షిస్తోంది.గణేష్ విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టాపించి, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు కొనసాగుతున్నాయి. గ్రామానికి ఒక ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చిన ఈ మండపం, గ్రామ యువత ఆచార సంప్రదాయాల పట్ల చూపుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

## డీజే ఆపరేటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

దేవరుప్పుల, ఆగష్టు 25 (తెలంగాణ పత్రిక):



గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద డీ జే లు ప్రభుత్వం నిషేధించిందని దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ వెల్లడించారు. సోమవారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో మండలంలోని పలు గ్రామాల డీజే ఆపరేటర్లకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద, గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో ఎక్కడ కూడా డీజే వాడకూడదన్నారు. ప్రభుత్వం డీజేలను నిషేధించిందని, వాటిని వాడవద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా వాడినట్టు తమ దృష్టికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ.టీం.అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 25 అడిచెర్ల రమేష్ తెలంగాణ పత్రిక



రామగుండం సి.పి.ఆదేశాల మేరకు,పెద్దపల్లి పట్టణ కేంద్రము రంగంపల్లి లోని శ్రీ.చైతన్య ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ.టీం.అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ.టీం. మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్,గుడ్ టచ్,బ్యాడ్ టచ్,ఎవరైనా చెడు గా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని,వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ.టీం. నిరంతరంగా ఉంచడం జరుగుతుందని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ.టీమ్.సభ్యులు మౌనిక,సురేష్,ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై సమావేశం

-మండల విద్యాధికారిణి శోభారాణి

వీణవంక ప్రతినిధి, ఆగష్టు 25 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు ఎస్ డి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు మండల పరిధిలోని పాఠశాలల పీడీ,పిఈటి లతో సోమవారం ఎంఈఓ శోభారాణి సమావేశమయ్యారు. వీణవంక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలుర, బాలికల 14/17 విభాగంలో తేదీ 30 ఆగస్టు 2025 న కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఓ ప్రకటనలో తెలుపుతూ మండల విద్యాధికారిణి మండల స్థాయి పాఠశాలల పిడి, పీటీలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి శోభారాణి తో పాటుగా, వీణవంక హై స్కూల్ హెచ్ఎం అశోక్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సీట్స్ పిడి శ్రీనివాస్, చల్లూరు హైస్కూల్ పీడీ రజిని, కేజీబీవీ పిఈటి మౌలిక తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు

**-మండల వ్యవసాయ అధికారి టి. రాజు.**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 25.



కోటగిరి మండలంలోని ఎస్ సి, ఎస్ టి. మహిళా, చిన్న సన్నకారు రైతులకు 50% సబ్సిడీ (5ఎకరాల లోపు ఉన్న వారికి, జనరల్ కేటగిరీ మహిళా రైతులకు 40% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి టి. రాజు తెలిపారు. వ్యవసాయం చేస్తు, ఇప్పటి వరకు యాం(త్రికరణలో లబ్ధి పొందని రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాటరీ/చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్స్, రోటవేటర్స్, బ్రష్ కటర్, కల్టివేటర్/మ్బ, ప్లాఫ్/కేజ్ వీల్స్ ఇతర పరికరాలు. 4. రోటవేటర్స్/కల్టివేటర్స్/కావల్సిన రైతులు ట్రాక్టర్ యొక్క ఆర్. సి. రైతు పేరున తప్పనిసరిగా ఉండాలన్నారు. కావల్సిన ధ్రువ పత్రాలు 1. అప్లికేషన్ ఫారం 2. పట్టదార్ పాస్ పుస్తకం (జిరాక్స్ ) 3. ఆధార్ కార్డు జిరాక్స్ 4. ట్రాక్టర్ ఆర్. సి. జిరాక్స్ లబ్ధి దారుల ఎంపిక తరువాత సంభ0దిత పరికరం సరఫరా చేసే కంపనీ పేరున డిడి తియ్యాల్సి వుంటుందని తెలిపారు. పైనా సంబందించిన దరఖాస్తు ఫారాలను సంబంధిత రైతు వేదికలలో ఏఈఓలకు, మండల వ్యవసాయ అధికారికి అందజేయాలన్నారు. ఇవ్వగలరు. దరఖాస్తు ఫారాలు ఇచ్చు చివరి తేదీ సెప్టెంబర్ నెల 2వ తేదీ 2025 సం: అని మండల వ్యవసాయ అధికారి టి. రాజు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి

సంగారెడ్డి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంతోష్ పంకాజ్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి 14 మంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ వివరించి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినది, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సమర్థిత పోలీస్ స్టేషన్ సిఐఎస్ఐ లకు ఎస్పీ ఆదేశించారు. ఎవరైనా క్రైమ్ గాని లేదా భూ సమస్యలు గాని ఉంటే వీలైనంత త్వరలో పరిష్కరించాలని ఆయన సూచించారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 25

కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత,జగిత్యాల,మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధుసూధన్, శ్రీనివాస్,జివాకర్ రెడ్డి,వివిధ జిల్లా అధికారులు,తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీల్లో ఐడియల్ హై స్కూల్ విద్యార్థినికి"రజత పతకం"

పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు25 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణంలోని ఐడియల్ హై స్కూల్ విద్యార్థినికి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఎన్.టి.పి.సి.గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో, హైస్కూల్ కు చెందిన విద్యార్థిని నీతూ కవర్ కు అద్భుత ప్రతిభ కనబర్చారు.అండర్-14 విభాగంలో నిర్వహించిన లాంగ్ జంప్, షాట్‌పుట్ ఈవెంట్లలో విద్యార్థిని అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి "సిల్వర్" రజత పథకం సాధించారు.ఈ విజయం విద్యార్థినికి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హురాలిగా రాణించింది.ఈ సందర్భంగా ఐడియల్ హై స్కూల్ చైర్మన్ మోహమ్మద్ ముస్తాక్ అలీ,డైరెక్టర్ షైఖ్ అఫ్సానా ప్రిన్సిపాల్ కొండలరావు,తబ్రేజ్ ఖాన్,భగేందర్,విద్యార్థినిని అభినందించారు.

# రైతుకు యూరియా తక్షణమే అందించాలి

**-ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేసిన మణుగూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.**

**-వ్యవసాయ విస్తరణ అధికారికి వినతి పత్రం అందజేత.**

మణుగూరు ఆగస్టు 25, తెలంగాణ పత్రిక.





తెలంగాణ రాష్ట్రంలో పగలు రాత్రి అహర్నిశలు పొలం పనులు చేసుకునే రైతన్నకు గింజ పండించుకోవడం కోసం సకాలంలో ప్రభుత్వం యూరియా బస్తాలు అందించకపోతే వరి పంటలు పూర్తిగా పాడైపోయే అవకాశం ఉందని రైతులు రోడ్లెక్కి ఆవేదన వ్యక్తం చేస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఎరువుల కొరతపై రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక వ్యవసాయ కార్యాలయాల దగ్గర సోమవారం వందలాదిగా తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కురి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు కావస్తున్న రైతులకు యూరియా సరఫరా చేయలేని పరిస్థితులలో ఉన్నదని ఎద్దేవా చేశారు. మండలం లో రైతులకు విత్తనాలు వేసిన పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడు కొరత అనేది రైతులకు తెలియదు.కానీ మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని అన్నారు. యూరియా సరఫరా సక్రమంగా అందించకపోవడంతో రైతులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మండల కేంద్రాలకు తక్షణమే సమృద్ధిగా యూరియా స్టాక్ సరఫరా చేయాలి, అదేవిధంగా.రైతు ఒక్కొక్కరికి మూడు లేదా నాలుగు బస్తాలు అని కాకుండా, అవసరానికి ఎంత యూరియా అవసరమో అంతే మొత్తాన్ని అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యూరియా బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకొని రైతులకు నిజమైన ధరకు ఎరువులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల కృష్ణ, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు జావిద్ పాష, మాజీ ఎంపీటీసీ మేకల రవి, మడి వీరన్నబాబు,బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేర్పుల సురేష్, దర్శనాలు శ్రీనివాస్, పప్పుల ప్రసాద్,బర్ల సురేష్, ముసా, సకిని బాబురావు, దాసరి వెంకన్న, మండల యువజన అధ్యక్షులు బోశెట్టి రవి, పట్టణ యువజన అధ్యక్షులు గుర్రం సృజన్, యువజన నాయకులు జక్కం రంజిత్ కుమార్, పద్దం శ్రీనివాస్, మండల మహిళా నాయకులు రేగులగడ్డ సుజాత, మడి స్వరూప, మేకల సుప్రియ, కర్నే సుహాసిని, మేకల జోష్ణ , బొగ్గం రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు జాప్యం చేయవద్దు

**- ప్రజావాణిలో 85 దరఖాస్తులు స్వీకరణ**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 25:



ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు.జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు.కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# హైవేపై లైటింగ్ వసతులు కల్పించాలని కలెక్టర్ కు సిపిఎం ఫిర్యాదు

దేవరుప్పుల, ఆగస్టు 25 తెలంగాణ పత్రిక):



జనగామ సూర్యాపేట హైవేపై లైటింగ్ వసతులు ఏర్పాటు చేయాలని మండల సిపిఎం నేతలు ఆదివారం రాత్రి టోల్గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం జనగామ కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లా పరిధిలోని కొడకండ్ల మండలం మొండ్రాయి గిర్ని తండా నుంచి దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు సింగరాజుపల్లి టోల్గేట్, లింగాల గణపురం మండలం నెల్లుట్ల వరకు నిబంధన ప్రకారం అమర్చిన విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగడం లేదన్నారు. నిబంధన ప్రకారం హైవే కాంట్రాక్టర్ ఏర్పాట్లు చేయడం లేదని ఆయన అన్నారు. దీనివల్ల వాహనదారులు, కాలినడకన ప్రయాణించేవారు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా టోల్గేట్ వద్ద భవన సముదాయం కానీ, టాయిలెట్స్ ఏర్పాటు లేదని, అంబులెన్స్ వాహనం కూడా అందుబాటులో లేదని, వే బ్రిడ్జ్ కూడా పనిచేయడం లేదన్నారు. వాహనదారుల వద్ద గత ఆరేళ్లుగా టోల్ ఫ్రీజ్ మాత్రం వసూలు చేస్తున్నారని వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. ఈ విషయమై మండల తహసిల్దార్ కు గతంలో వినతి పత్రాలు అందజేసిన కూడా చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి హైవే కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకొని వసతుల ఏర్పాట్లకు కృషి చేయాలని కోరారు. లేనిచో హైవేపై ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, యాదిరెడ్డి, ప్రతినిధి గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్స్ పొందే విధంగా ప్రొత్సాహం




కల్లూరు, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)

కల్లూరు మండలంలో జరిగినటువంటి చదువుల జాతర కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు, మండల విద్యాధికారి ప్రత్తిపాటి నివేదిత, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపిఎమ్, విజ్ఞాన్ స్కూల్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ కోట పుల్లారావు పాల్గొని ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ గురించి వివరించి అడ్మిషన్స్ పొందే విధంగా ప్రోత్సహించారు.

## శ్రీ సత్య సాయి బాబా గ్రామోత్సవ సంబరాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా



సత్తుపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం, గౌరిగూడెం గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి సందర్భంగా శ్రీ సత్య సాయి బాబా గ్రామోత్సవ సంబరాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి,మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీ సత్య సాయిబాబా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**-రాజకీయ మనుగడ కోసమే బిఆర్ఎస్ ఆరాటం**
**-కట్టకు ఎన్ని కేజీలు వుంటుందో తెలియని వారు కూడా మాట్లాడుతున్నారు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)

అన్నపురెడ్డిపల్లి : దేశంలో బిజెపి ప్రభుత్వం యూరియా అన్ని రాష్ట్రాలకు సరఫరా చేయాలి కానీ బిజెపి యేతర రాష్ట్రాలకు యూరియా సరఫరా తగినంత మోతాదులో సరఫరా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లె ప్రయత్నం చేస్తుంది అని అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ విమర్శించారు.కొంత మంది యూరియా సంచి ఎలా ఉంటుందో కూడా తెలియని బిఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం రైతులు పై రాజకీయం చేస్తున్నారు అని వారికి బీజేపీ ప్రభుత్వాన్ని అడిగే దమ్ము లేక గల్లీలో మాట్లాడుతూ చౌక భార రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు.నాడు గ్రామాల్లో కొంతమంది మాత్రమే రాజకీయ నాయకులుగా చెలామణి అయి అమాయక రైతులు దగ్గర నుండి పట్టాలు రూపంలో లక్షలు వసూలు చేసుకొని నేడు హాయిగా తిరుగుతున్నారు కానీ నేడు ఇంటికి ఒక లీడర్



వున్నాడు అని ఏ సమస్య వచ్చిన నేరుగా ప్రతి కార్యాలయానికి వెళ్లి అధికారులను అడిగి వారి సమస్య తీర్చుకుంటున్నారు అని రైతు సమస్యకు వుంటే రైతులు కార్యాలయాలకు వెళ్ళాలి కానీ రాజకీయ నాయకులు వెళ్ళడం వెనుక రాజకీయ లబ్ధి కోసమే అని విమర్శించారు.యూరియా కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనేక సార్లు సంబధిత శాఖ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోయి 7.32 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను తెలంగాణ రైతులకు అందించారు.ఒకే ఒక బిజెపి నయుకుడే పలు దేశాల్లో యుద్ధాలు వలన యూరియా సరఫరా తగినంత దేశానికి దిగుమతి కాలేదు అని చెప్పిన ఇంకా కొంతమంది గల్లి నాయుకులుకు రాజకీయ పరిజ్ఞానం లేక ఏదో ఒకటి చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం చేస్తూ రైతులు పై రాజకీయం చేస్తున్నారు అని ఇది అంత రైతులు గమనిస్తున్నారు అని ఇప్పటికీ అయిన చోట మోట గల్లి లీడర్లు రాష్ట్రంలో జిల్లాలో చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనుభవం వున్న ఓ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన అపార అనుభవం వున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి రైతు సమస్యలు అన్ని తెలుసు అని ఆయన కూడా ఇప్పటకీ వ్యవసాయం చేస్తున్నారు అని కనీసం యూరియా కట్ట ఎన్ని కేజీలు వుంటుందో కూడా తెలియని వారు యూరియా గురుంచి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు.

# భారతీయ జనతా పార్టీ నేరడిగోండ మండల శాఖ పత్రికా ప్రకటన

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లు 420 హామీలు**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 25 :-

భారతీయ జనతా పార్టీ నేరడిగోండ మండల శాఖ ఆధ్వర్యంలో గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లు 420 హామీ ల పైన నేరడిగోండ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలను ఇచ్చి గద్దెనెక్కింది అని ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఎ ఒక్క హామీని కూడా అమలు చెయ్యక పోగా అబద్ధపు మాటలతో, ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తుంది అని అన్నారు మరియు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు



15000 రూపాయల నష్టపరిహారం చెల్లించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని వేంటనే రైతులకు అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వేంటనే ఈ హమిలను అమలు చేయ్యాలి అని ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు పరుశురాం జాదవ్,రాజేంధర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, కిషన్ మోర్చ మండల అధ్యక్షులు వేంకటేష్, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, ధృవ రాజు, అడెపు రమేష్,సినియర్ నాయకులు కోట్నక్ కోటేష్, శ్రీధర్ రెడ్డి,రజీంత్, రాజేశ్వర్,

# అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

**-రాష్ట్ర అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్**

మంగపేట ములుగు,ఆగస్టు 25(తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ పరిధిలో సోమవారం రోజు "అర్చక ఉద్యోగుల మలిదశ సాధన సమితి" సమావేశాన్ని రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేశారు ఈ సమావేశంలోనే అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి అనే సంఘాన్ని సభ్యులందరూ కలిసి నూతనంగా రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అర్చక ఉద్యోగుల మలిదశ సాధన



సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ ని ఎన్నుకున్నారు ఈ కమీటీ మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనరసింహ



స్వామి ఆలయం సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులందరూ కలిసి రాష్ట్ర కమిటీని ఘనంగా సత్కరించారు.

# సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

**-గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 25

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు.సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులు కలయికలో పాల్గొన్న డాక్టర్ మట్టా



సత్తుపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణంలో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు ప్రపంచ ఫోటోగ్రఫీ డే వారోత్సవాలు 2025 సందర్భంగా ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులు కలయిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

# శ్రీ శివ భక్త మార్కండేయ మందిరం లో ఘనంగా అన్న పూజ, శ్రావణ మాసం ముగింపు కార్యక్రమం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 25 :-



బోథ్ పట్టణం కేంద్రం లోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం లో శ్రవణ మాసం ముగింపు కార్యక్రమం ఘనంగా చేశారు 30 రోజుల పాటు కలశం పెట్టీ అఖండ దీపం వెలిగించారు నిత్యం భోజన కార్యక్రమం నిర్వహించారు మరియు రోజు వేముల చంద్రమోహన్ గారితో ప్రవచనాలు భక్తులు కి వినిపించారు అనంతరం నిత్యం భజన లు చేసిన భక్తులకు మరియు ప్రవచనం చేసిన చంద్రమోహన్ గారికి ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం చంద్ర మోహన ఆధ్వర్యం లో సన్మానం చేశారు అనంతరం ఆలయం లో గల శివ విగ్రహం కి సేరె లక్ష్మీ ఆధ్వర్యం లో అన్న పూజ నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పట్టణ పద్మశాలి గౌరవ అధ్యక్షుడు గంగుల మల్లేష్,అధ్యక్షుడు మెరుగు భోజన్న,ప్రధాన కార్యదర్శి మాసం అనిల్ కుమార్ మరియు భజన భక్తులు బారే హితిష్,బారే నారాయణ,దాసరి గంగయ్య, బింగి పురుషోత్తం,తాటికొండ రాజేశ్వర్, గొర్ల ప్రభాకర్, బొడ్డు సుశీల, సేరె లక్ష్మీ,బోనగిరి చంద్రకళ, బారె పద్మ, సోయం రాధ,జక్కుల లక్ష్మీ , పోసాని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# రెసిడెన్షియల్ స్కూల్లో మెడికల్ క్యాంప్

**-ఇచ్చోడ పిహెచ్సి మెడికల్ డా, కిరణ్ కుమార్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 25 :-



అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలోని స్థానిక బాలుర రెసిడెన్షియల్ హాస్టల్లో సోమవారం రోజున పిహెచ్సి మెడికల్ డా, కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీళ్ళు తాగాలనీ వంట గదులుమరియు సామాగ్రి లు పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాజుబాయి ( పిహెచ్ఎన్ ) రాజేంద్రప్రసాద్ (వీపీ)అన్నపూర్ణ ( హెచ్ ఎస్ )ఎఫ్ సుజాత, విజయలక్ష్మి, (ఏఎన్ఎం) మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆశాకర్యకర్త పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా



కల్లూరు, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణంలో, పెనుబల్లి మండలం ఉప్పలచిలక గ్రామం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణం వెంగళరావు కాలనీ ఫాస్టర్ జార్జ్ కుమారుడు అక్షయ్ కుమార్, దివ్యా వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. పెనుబల్లి మండలం ఉప్పలచిలక గ్రామం లో అందోజు పిచ్చయ్య కుమార్తె వధువు చి. తులసి, వరుడు చి. వేణు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.. ఉప్పలచిలక గ్రామం లో ఈసరం వెంకటేశ్వర రావు కి రోడ్డు ప్రమాదం జరగ్గ వారిని కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, కమల్ పాషా, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి ఎఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం, ఉప్పలచిలక,సత్తుపల్లి పట్టణ, మండల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం.



గుండాల, తెలంగాణ పత్రిక :

ప్రజా పాలన అని చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భాజపా ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం భాజపా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుండాల మండలంలో ఏర్పాటుచేసిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ420 హామీలు,6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ కూడా అమలు చేయక హంగు హోర్భాటం తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదనిహే ఎద్దేవా చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ హరికృష్ణకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా నాయకులు చెడే నాగన్న,సాయి తేజ, భాజపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గణపతి మండప నిర్వహకులకు తల్లాడ విద్యుత్ శాఖ వారి సూచన..

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 25



వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రజలు విద్యుత్ భద్రత నియమాలు పాటించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ కోరారు మండప ఏర్పాట్ల కోసం ఆన్లైన్లో పర్మిషన్ తీసుకోవాలని సొంతంగా విద్యుత్ పనులు చేయవద్దని నిపుణులతో చేయించాలని విద్యుత్ లైన్ల కింద ట్రాన్స్ఫార్మర్స్ పక్కన మండపాలు నిర్మాణం చేయవద్దని తెలిపారు విద్యుత్ కనెక్షన్ తీసుకునే ముందు సమాచారం ఇవ్వాలని డెకరేషన్ లైటింగ్ కట్టుట కొరకు ఇనుప పైపులు ,కడ్డీలు వాడకూడదని కొయ్యలు ప్లాస్టిక్ పైపులు వాడాలని ఊరేగింపు సమయంలో డిజె సౌండ్స్ ఎక్కువ ఎత్తుకు ఉండటం వల్ల వాటిపై ఎక్కడం వలన విద్యుత్ లైన్లు తగిలి షాక్ కు గురవుతున్నారని వాటి పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు ప్రత్యేకంగా మండల ప్రజలు ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# సురవరం సుధాకర్ రెడ్డి కమ్యూనిస్ట్ ఆయన మరణం పార్టీకి తీరని నష్టం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 25:

ఏన్కూర్ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి చిన్నతనం నుండి %ూ×ూఖీ% లో తన ప్రస్థానాన్ని ప్రారంభించి, సీపీఐ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి రాష్ట్ర కార్యదర్శి గా, జాతీయ కార్యదర్శిగా ఎదిగిన నేత తన జీవితాంతం పెద వర్గాలు, కార్మిక వర్గల ప్రజల కోసం పనిచేసిన మహా నేత సురవరం సుధాకర్ రెడ్డి. నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా 1998,2004 లో పని చేసి చట్ట సభలో పెద వర్గాలకోసం తన వానిని గట్టిగా వినిపించారు.తన జీవితాంతం కమ్యూనిస్ట్ పార్టీ కోసం, పెద ప్రజల కోసం పని చేసి అనారోగ్యం కారణంగా చనిపోయాడని అతని మరణం పార్టీకి తీవ్ర నష్టమన్నారు. ఈ కార్యక్రంలో సీపీఐ జిల్లా సమితి సబ్యులు అమారనేని వీరభద్రమ్, మండల సహాయ కార్యదర్శి బానోత్ రాంబాబు,నాయకులు మాడినేని వేంకన్న, రమేష్,వేముల చిన్న రెడ్డి, ఇర్పా సురేష్, నరసింహారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ళ కోసం మళ్ళీ లొల్లి షురూ చేసిన బీజేపీ నాయకులు



వాంకిడి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవకల పై పూర్తిగా విచారణ జరిపించి అసలైన నిరుపేదలకు ఇళ్ళు మంజూరు చేయలని భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం నిరాహార దీక్ష ప్రారంభించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు కాకుండా అనర్హులకు కట్ట పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లుగా పేరు మార్చి,తాము ఇచ్చినట్లు ప్రజల మెప్పు పొందాలని చూస్తున్నారని, సొమ్ము ఒకరిది ,సోకు ఇంకోకరిది అన్నట్టు వ్యవహరిస్తుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మండలం లోని అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పై పూర్తి విచారణ జరిపే వరకు దీక్షను విరమించె ప్రసక్తే లేదని ఆయన తేల్చేశారు. నిరాహార దీక్షకు వాంకిడి మండల అధ్యక్షులు చీదర్ల నరేశ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు పెందూర్ మారుతి , బీ.జే.వై.ఎం మండల అధ్యక్షులు మండొకర్ వికాస్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్, బీ.జే.వై.ఎం మండల ఉపాధ్యక్షులు లొనారె గణేష్, వేణు మద్దతు పలికారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ మా లక్ష్యం.ఎల్లప్పుడు మీ సేవకై ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి టౌన్ ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



మందమర్రి పట్టణంలోని పాల చెట్టు దగ్గర రోడ్డు పైన కొద్ది కాలంగా వరుసగా వర్షాలు పడుతున్న కారణంగా ఏర్పడిన గుంతలను ఈరోజు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అందరం కలిసి పూడ్చి వేయడం జరిగింది.కార్యక్రమ అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ మరియు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్ మాట్లాడుతూ.ఇక్కడ ఏర్పడి ప్రమాదకరంగా మారిన గుంతలను మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరము కలిసి ఈరోజు తాత్కాలికంగా పూడ్చివేయడం జరిగిందని దగ్గర్లో ఉన్న కస్తూరిబా స్కూల్ మరియు మోడల్ స్కూల్ ఉండడం వలన పిల్లలు అదే మార్గంలో వెళ్లడం జరుగుతుందని ఒక్కొక్క సమయంలో ఆ గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని కావున లిదీనిపై ఉన్నత అధికారులు వెంటనే చొరవ తీసుకొని మరమ్మత్తులు జరిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు, ఓరం కవి రాజ్,ఎండి జావిద్ పాషా, సుందర్ , చందు, దిలీప్, సంజయ్, సాయి తేజ చిలుముల రాజు,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీసీనియర్నాయకులు సొత్కు సుదర్శన్ జన్మదినం వేడుకలు

మందమర్రి టౌన్ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



వమందమర్రి పట్టణ పాత బస్టాండ్ లో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన సందర్భంగా మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు చిప్పకుర్తి శశిధర్,మరియు కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, సుదర్శన్ అన్న కి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన బిజెపి నాయకులు కొండాపురం జగన్

సంగారెడ్డి 25 ఆగస్టు (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...





సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రజావాణిలో ఇచ్చిన కానీ తొందరగా పనులు కావడం లేదని ఈ యొక్క సమస్యలు త్వరగా పరిష్కరిస్తే చాలా ఉన్నటువంటి సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారని ఆయన ధర్నాలో వివరించారు. ప్రజావాణిలో ఇచ్చినటువంటి ఫిర్యాదులు ఊరికే పాడేయడం కాకుండా కలెక్టర్ గారికి ఇచ్చినటువంటి ఫిర్యాదులను త్వరలో పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేస్తూ సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్ర రెడ్డి నగర్ లోని, పార్కు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ స్థానికులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం జగన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్ గారికి వినతిపత్రం సమర్పించి పార్కు స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కులాల జిల్లా అధ్యక్షులు రామ్ జోషి హనుమంతు, మరియు టీ మాణిక్యం. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రజలు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారీ అధ్యక్షతన అక్కన్నపేట మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది

అక్కంపేట మండల్. తెలంగాణ పత్రిక.025



పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది జనహిత యాత్ర....పిచ్చి యాత్ర. “కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర” జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.!, సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి. లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే. మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే. ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి. హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా? గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? బైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా? 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ గారు, బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్ దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం. బండి సంజయ్ గారు ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు. 1.కరీంనగర్ నుండి వరంగల్ వరకు 4 లేన్ విస్తరణ కోసం ....రూ.2,146 కోట్ల 86 లక్షలు. 2.ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం... రూ.578 కోట్ల 85 లక్షలు తెచ్చిండు 3. ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండు. 4.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం..రూ.154 కోట్ల 74 లక్షలు 5. %జ=×ఖీ% (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్లకుపైగా తెచ్చిండు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు తెచ్చిండు. 7.శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హోదా తీసుకొచ్చిండు. 8.ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తెచ్చిండు. 9.కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండు 10. రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించిండు. 11.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడు. 12.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు...నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో... కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి. 13. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులిచ్చినం. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం... రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడు... బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది? తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా. దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా? నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే... బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు? తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? ... సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ గారిని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ జనగామ వేణుగోపాలరావు. మండల ప్రధాన కార్యదర్శి లు చెరుకు సంపత్.మడక రవికుమార్. మాజీ %ర్% మోర్చ జిల్లా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్ .మాజీ సర్పంచ్ మాలోత్ రాజు కుమార్ జన్నారపు కళ్యాణ్ విష్ణు తంగళ్లపల్లి రాహుల్. తదితరులు పాల్గొన్నారు

# లోతువాగు చెరువు కాలువ పూడికతీత పనులు ప్రారంభం

పెనుబల్లి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)



పెనుబల్లి మండల పరిధిలోని చౌడవరం, మొండికుంట, మండాలపాడు రైతులు పొలాలకు నీరు లేక దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నారు. మండాలపాడు, చౌడవరం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దంపతులు చెరువు పూడిక తీయడానికి జెసిబి (140) ని పంపించడం జరిగింది. ఎమ్మెల్యే దంపతుల ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయకట్టు రైతులతో కలిసి కొబ్బరికాయ కొట్టి జెసిబి పనులు ప్రారంభించారు. దీని ద్వారా సుమారు 600 ఎకరాలు ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుంది. రైతుల కష్టాలు చూసి స్పందించి కాలువ పూడిక పనులు చేపట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి మండాలపాడు, చౌడవరం గ్రామ పంచాయతీ రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతురాజు కిషోర్, చౌడవరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగి హనుమంతరావు, మండాలపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాయం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు అశోక్, వసంతారావు, హరినాధ్, తోట నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ యడవల్లి సుబ్బారావు, ఆది నారాయణ , చౌడవరం, మొండికుంట, మండాలపాడు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

**-పర్యావరణను కాపాడుదాం**

**-మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను ఆవిష్కరించి, మట్టి**

**-విగ్రహాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 25 ( తెలంగాణ పత్రిక)





పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా మట్టి గణపతులను పూజించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలను కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని, మట్టి వినాయకులను పూజించాలని చేసే అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాప్, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగులు ఉపయోగించి తయారు చేసిన గణపతి విగ్రహాల వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ఎక్కువ కాలం కరగకుండా నీటిలో ఉండడం వలన నీటిలో ఉన్న స్వచ్ఛత పోతుందని, నీటిలో జీవించే ప్రాణులకు హాని కలుగుతుందని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, మట్టి గణపతిని పూజించాలని ఆయన సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిక్షపతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై అద్నూర్ ఎస్సై దోమ సుజిత్ దాడులు



సంగారెడ్డి 25 ఆగస్టు (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా అదునూర్ మండల శివారులో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం రాగానే ఎస్సై దోమ సుజిత్ గారు వారి సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. మొత్తము నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర 3980/రూపాయలు మరియు 52 ఏకముక్కలను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు అయినదని అద్నూర్ ఎస్సై దోమ సుజిత్ గారు తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట జూదం ఆడినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై సుజిత్ గారు తెలిపారు.

# ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

మందమర్రి టౌన్ ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో మందమర్రి ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ 2009 వ సంవత్సరంలో శంకుస్థాపన చేసినటువంటి లెదర్ పార్క్ ఇప్పటివరకు కూడా పూర్తి చేయక ఎలాంటి అభివృద్ధి లేక 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేసి పదివేల మందికి జీవన ఉపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయక పోవడం వలన ఆ యొక్క స్థలం కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి లెదర్ పార్క్ ని తొందరగా నిర్మాణం పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు మరియు మందమరి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు వాణిజ్య వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారు సింగరేణిలో గల అన్ని ఏరియాలకు పట్టాలు మంజూరు చేశారు కానీ మందమర్రి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదు కాబట్టి అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డి డి లు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ కూడా 20,000 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని ప్రభుత్వ దృష్టికి యొక్క విషయాన్ని తీసుకొని వెళ్లాలని ఎమ్మార్వో ని కోరారు గతంలో మందమరి మండల పరిధిలోని పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేశారు కానీ అది ఇప్పటివరకు కూడా తెరుచుకోలేదు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పందించి వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్,మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్దన్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ ధన్సింగ్ సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం,సంజీవ్ రావు, ది వి దీక్షితులు,మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శిలు కర్రావుల వినయ్, కళాధర్ రెడ్డి,వెంకటేష్ ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, కూన్సత్ సంతోష్ రామ్, మహిళా నాయకురాళ్లు, ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య, సత్యం భాయి గాదె రాములు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



గుండాల, తెలంగాణ పత్రిక:

రేషన్ డీలర్ల సమస్యలుపరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ మేరకు సోమవారం తహశీల్దార్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్ల 5 నెలల కమిషన్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల ఆదేశానుసారం మూడు నెలల బియ్యం పంపిణీ చేశామని అట్టి కమిషన్ తమ ఖాతాలో జమ చేయాలని వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు.ద

## జన్నారంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు సొంత భవనాన్ని మంజూరు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



జన్నారంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు సొంత భవనాన్ని మంజూరు చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభంజనం మాట్లాడుతూ జన్నారంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల వచ్చినందుకు సంతోషపడాలో, వచ్చిన కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక బాధపడాలో, అర్థం కాని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు ఇప్పటివరకు సొంత బిల్డింగ్ లేదని ప్రస్తుతం ఉన్న భవనంలో సరైన మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు.గదులు ఇరుకుగా ఉన్నాయని, త్రాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యం, చుట్టూ ప్రహరీ గోడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కాబట్టి విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఐటిఐ కళాశాలకు సొంత భవనాన్ని మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని పిడిఎస్యు ద్వారా కోరారు.

# 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**-అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



(తెలంగాణ పత్రిక ఆగస్టు 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ..22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు. .

# ఖమ్మం లో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం

**-ఉద్యోగ, సహకార సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం**

**-అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు ఉద్యోగ సంఘాలు బిల్డర్లు డెవలపర్లు జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు. సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగతుండటమే కాకుండా మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ విపి గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు సహకార సంఘాలు ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌళిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా నిర్వహించుకున్నారని తెలిపారు. ఇక్కడి భూములు నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరక్టర్ విపి గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.

## మామడ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



మామడ మండల రిపోర్టర్ ఆగస్టు 25( తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా లోని మామడ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె. వి రమణారెడ్డి,రావుల ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులుగా కుదురుపాక శేఖర్, కె తిరుపతిరెడ్డి(కె. టి రెడ్డి), కోశాధికారి కోడిపుల సుభాష్,ప్రధాన కార్యదర్శి దేవోళ్ల మధుకర్, సలహాదారులుగా జాకీర్,సభ్యులుగా నల్ల ప్రభాకర్ రెడ్డి, సిరిపురం రజనీకాంత్, ఈర అనిల్ కొత్తూరు ప్రశాంత్, నీలి గోపికుమార్, లను ఎన్నుకోవడం జరిగింది

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సి కార్పోరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 25(తెలంగాణ పత్రిక)

జాహిరాబాద్ పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన వికలాంగుల వృద్దుల వితంతువుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్ మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ సామెల్ శివప్ప బి.దిలీప్ తదితరులు ఉన్నారు.

## పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 25(తెలంగాణ పత్రిక)

జాహిరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో శ్రావణమాస సమాప్తి సందర్భంగా పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజాలు చేసి పరమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం,ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,చెంగల్ జైపాల్,విష్ణువర్ధన్ రెడ్డి,సుభాష్ రెడ్డి,బి.అరవింద్ రెడ్డి,బి గౌతమ్ రెడ్డి యం రాజు శేఖర్ బి విఠల్ యూ ల్ సిద్దుచాకలి ఈరన్న సిద్దు ఎంకన్న,తదితరులు ఉన్నారు.

## ఫ్లాష్.. ఫ్లాష్.. ఫ్లాష్..

-తిరుమలయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో దారుణం..

(తెలంగాణ పత్రిక ఆగస్టు 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):



అదే గ్రామానికి చెందిన యువతి కోళ్లపూడి రమ్య వైజాగ్ లో ఉరివేసుకుని ఆత్మహత్య అదే గ్రామానికి చెందిన నరేష్ అనే పెండ్లి అయిన వ్యక్తి ప్రేమ పేరుతో వైజాగ్ తీసుకెళ్లాడు పదిహేను రోజుల తర్వాత యువతిని అక్కడే వదిలేసి ఇంటికి వచ్చిన వివాహితుడు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో వైజాగ్ లాడ్జి లో ఉరి వేసుకుని బలవన్మారణానికి పాలపడిన యువతి

## తోటి అధ్యాపకుని కుటుంబానికి 93,460 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు

-బోథ్ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 25 :-

బోథ్ మండలంలోని స్థానిక మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో పనిచేస్తూ ఇటీవల మరణించిన అశోక్ సార్ కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయం గురించి ఈ సందేశం వివరిస్తుంది: మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బోథ్ లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఇటీవల మరణించిన ఎకనామిక్స్ ఉపాధ్యాయులు అశోక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అశోక్ సార్ భార్య మరియు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ సహాయం అందించబడింది. మొత్తం 93,460 రూపాయల ఆర్థిక సహాయాన్ని బోథ్ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ మేడం గారు అశోక్ గారి భార్య, పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా ...పార్టీకి అండగా ఉన్నాము...!

-పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్నాము

-ఎఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కు వినతి

-పాత వారికే అవకాశం హామీ... మీనాక్షి నటరాజన్

తెలంగాణ పత్రిక, జగిత్యాల జిల్లా, ఆగస్టు 25

రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నామని వలసలతో నమ్ముకున్న కార్యకర్తలకు నష్టం జరుగుతుందని జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూ దూరులో జరిగిన ఉమ్మడి కరీంనగర్ సమావేశంలో ఎఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కు సోమవారం జగిత్యాల్ నియోజకవర్గ, జగిత్యాల,రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు.కాంగ్రెస్ బలోపేతం కోసం ఎన్నేళ్లుగా పార్టీ కార్యకర్తలు అనేక కష్టాలు,హింసలు,అణచివేతలు, కేసులు,అరెస్టులు, అవమానాలు ఎదుర్కొని పార్టీ సిద్ధాంతం కోసం మా పోరాటం ఆగలేదని వివరించారు.గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలే



తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి తరువాయి కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తల కష్టాలు తీరాయని అనుకునే లోపే పెను భూతంలా బిఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరికతో నమ్ముకున్న కార్యకర్తలకు నష్టం చేస్తూ మన పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తలకు జీవం పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు అందించేందుకు ప్రతిపాదిస్తే అండగా ఉండాల్సిన వలస ఎమ్మెల్యేలు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలోకి రాగానే,కొత్తగా చేరిన ఎమ్మెల్యేలు వారి అనుచరులకు మాత్రమే అవకాశాలు వస్తున్నాయని వాపోయారు. మన కాంగ్రెస్ కార్యకర్తలను కాదని టిఆర్ఎస్ నుంచి వచ్చిన నేతలకు నామినేటెడ్ పదవులు,ప్రభుత్వ అవకాశాలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు కూడా ఇస్తున్నారని ఎన్నో ఎన్నేళ్లుగా పార్టీ జెండా పట్టి,కష్టపడిన స్థానిక నాయకులు,కార్యకర్తలకు నష్టం జరుగుతుందని తమ దృష్టికి తీసుకు వస్తున్నానని బాధను వ్యక్తపరిచారు.మొన్నటికి మొన్న అభివృద్ధి పనులు అయినా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు,ఇందిరమ్మ ఇండ్లు టిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని వివరాలను వినతిపత్రంలో జత చేశామని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు టికెట్ నేను చెప్పిన వారికే వస్తుంది అని చెబుతున్నారని పార్టీ నే నమ్ముకున్న మాకు అండగా ఎవరుంటారని అడిగినట్లు తెలిపారు.కార్యకర్తల మనోవేదన విన్న మీనాక్షి నటరాజన్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే పాత వారికే అవకాశాలు ఉంటాయని మేమంతా మీకు న్యాయం చేయడం కోసమే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చిన జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కేకే

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగం రాజులు, వేషాల శ్రీనివాస్ (టీచర్) గత 5 రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సోమవారం రోజున మృతుల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతడి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి కాంగ్రెస్



పార్టీ సీనియర్ కార్యకర్తను కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎలాంటి సహాయమైనా చేయడానికి ముందుంటానని, కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిపర్శ హనుమాన్లు , బండారి బాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, ,అక్కపల్లి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ జంగం కాశి రాములు, దేశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజు, గౌరీ శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సుందర్ నగర్ కాలనీ..2500 జనాభాకు 23 బెల్టు షాపులు

-విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. మద్యం, గంజాయి మత్తుతో జోగుతున్న యువకులు

- యువత మంచి మార్గంలో నడిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

-సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 25:

మిర్యాలగూడ పట్టణంలో పేరుకే సుందర్ నగర్ కాలనీ అని, వార్డు జనాభా సుమారు 2500 ఉంటే అక్రమంగా బెల్టు షాపులు 23 జోరుగా నిర్వహిస్తున్నారని మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు ఆరోపించారు.మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ లో సోమవారం ఆకారపు సైదులు నివాసంలో



కాలనీ వాసులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సైదులు మాట్లాడుతూ మద్యం, గంజాయి మత్తులో యువకులు రాత్రివేళ కాలనీకి వచ్చే, పోయే వారి దగ్గర దౌర్జన్యంగా వసూలు చేస్తూ హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు.అసాంఘిక కార్యక్రమాలకు కాలనీ నిలయంగా మారిందని, కొందరు పోకిరీలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. సుందర్ నగర్ కాలనీ అతి సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఉందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బెల్టు షాపులు, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టాలని, సుందనగర్ కాలనీ యువకుల జీవితాలు నాశనం కాకుండా కాలనీ యువత మంచి మార్గంలో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకారపు సైదులు కోరారు. పోలీసులు సుందర్ నగర్ కాలనీలో ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.ఈ సమావేశంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, బొంగరాల వెంకటయ్య ,మల్లయ్య, కొండల్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# రైలు క్రిందపడిఆత్మహత్య

మందమర్రి టౌన్ ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలో ఉదయం 10:55 నిమిషాల ప్రాంతంలో విజయవాడ నుండి బల్లర్ష వైపు వెళ్తున్న రక్తి సాగర్ ఎక్స్ప్రెస్ రైలు బండికి మందమర్రి - మార్కెట్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమీపంలో ఒక మూగ వ్యక్తి వయస్సు అంచనా 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని మరణించి ఉన్నాడు.దఈ వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి బెల్లంపల్లి మార్చురీ రూమ్ నందు భద్రపరచడం జరిగింది.ఈ వ్యక్తి యొక్క సమాచారం ఎవరికైనా తెలిసినచో ఈ నెంబర్లకు వెంటనే సంప్రదించగలరు:9490871784,8712658596,9948481902

## ఈఎంఆర్ఐ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఈ.ఎం.ఆర్.ఐ. హైద్రాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీ సెస్ ఫౌండేషన్ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ (108 ఈ యంటీ) 102 (అమ్మవడి) కెప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవలెను. ఆసక్తిగల పురుషుల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు ఈయంటీ కి బీఎస్సీ లైఫ్ సైన్స్,బీఎస్సీ నర్సింగ్,జీ ఎన్ఎం,బీఎస్సీ, ఎంఎల్టీ,బీఫార్మసీ ఉండాలని అన్నారు.డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి,5.4 ఎత్తు అంగుళాలు. 22 సంవత్సరాల నుంచి 35 - సంవత్స రాలు ఉండాలన్నారు. లైసెన్స్ 3 సంవత్సరాలు అనుభవం... ఎల్యంఈ బ్యాడ్ కలిగి ఉండాలి. వీరికి ఎంఎల్టీ, బీఫార్మసీ ఉండాలని అన్నా రు. డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి,5.4 ఎత్తు అంగుళాలు, 22 సంవత్స రాల నుంచి 35 సంవత్సరాలు ఉండాలన్నారు. లైసేన్స్ 3 సంవత్సరాలు అనుభవం. ఎల్యంఈ బ్యాడ్జ్ కలిగి ఉండాలి. వీరికి ఈ నెల 25న హైద్రాబాద్ లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలి 9010251025, 9154918117, 9989458588

# బీమా చెక్కు అందజేసిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్

కొడిమ్యాల, ఆగస్ట్ 25: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల పట్టణానికి చెందిన నాంపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన తన జీవిత బీమా హక్కులో భాగంగా బ్యాంకులో సంవత్సరానికి రూ.436 చెల్లిస్తూ ఇన్సూరెన్స్ పాలసీ పొందినందున, ప్రభుత్వం అందించే రూపాయలు 2 లక్షల బీమా పరిహారం వర్తించింది.మృతుని నామినీ అయిన అన్న నాంపల్లి రవికి సోమవారం యూనియన్ బ్యాంక్, కొడిమ్యాల బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆర్డీవో గజానన్, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్ కుమార్, గోల్డ్ అప్రైజర్ ముమ్మాడి స్వామి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, నరేష్, కృష్ణవేణి సహా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసింది

**-మండల బిజెపి అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పాదయాత్రగా భారీ ర్యాలీని నిర్వహించి గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ యార్డును గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూలగొట్టి మోడ్రన్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పి నేటికీ పనులు ప్రారంభం కావడం కాకపోవడం తో రైతులకు వాళ్లకు ఎండకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు కొత్తపల్లి ఎల్లమ్మ గుడి నుండి శిలాజి నగర్ వరకు డబుల్ రోడ్డు వేయాలని ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ ముఖ్య నాయకులు గంట అశోక్ రాజేందర్ రెడ్డి లక్ష్మీపురం రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ. సర్వోత్తమ్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు బి నర్సింలు నాయకులు చంద్రం యాదవ్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ అరవింద్ గౌడ్ రాజేష్ రాజు నరేష్ ఎల్లం తిరుపతి నారా గౌడ్ రాజిరెడ్డి నవీన్ అనిల్ బంగ్లా శ్రీధర్ గౌడ్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 20 నెలల కింద బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ

**-బిజెపి మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ , పాక్స్ చైర్మన్ వెంకన్న**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 25 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్ హత్నూర్ మండలంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మరియు పార్లమెంట్ సభ్యుని పిలుపు మేరకు బజార్ హత్నూర్ మండల కేంద్రంలో 20 నెలల కింద బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యాల మీద బజార్ హత్నూర్ పట్టణ కేంద్రంలో గల శివాజీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి ర్యాలీతో వెళ్లి ఎమ్మార్వో కు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై వినతిపత్రం అందజేయడం జరిగినది. వారం రోజుల క్రితం భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి కేంద్రం అమలు చేస్తున్నటువంటి, పసల్ బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ , పాక్స్ చైర్మన్ వెంకన్న మాజీ ఎంపీపీలు కేవల్సింగ్, నాగోరావ్, మాజీ జడ్పీటీసీ శంకర్ మాజీ ఎంపీటీసీలు గజానంద్ ఈశ్వర్ లక్ష్మన్, మాజీ సర్పంచ్ ప్రకాష్ సంతోష్ సీనియర్ నాయకులు ఉత్తమ్, గణేష్, సుకుదేవ్, రమణ,నందు, వినాయక్ జాంసింగ్ బలిరామ్, దినేష్, ఈశ్వర్, కృష్ణ, రాము, నాందేవ్, పవన్ కళ్యాణ్ సుందర్, గోవింద్, ప్రభాస్ రవి మండలంలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, బోథ్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఆశ వర్కర్లకి పారితోషకాలు తగ్గిస్తే ఊరుకోం

**-ఫిక్స్ డ్ వేతనం 18 వేలు నిర్ణయించి చెల్లించాలి**

**-ఏఎన్సీ టార్గెట్లతో అధికారుల వేధింపులు ఆపాలి**

**-పి హెచ్ సి లలో కనీస సౌకర్యాలు కల్పించాలి**

మంచిర్యాల జిల్లా, ఆర్సి తుడుం జితేందర్ "తెలంగాణ పత్రిక" ఆగస్టు 25:







దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్న ఆశా వర్కర్ల సమస్యలు మాత్రం పరిష్కరం చేయట్లేదు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆశాలకు నేడు గుర్తింపు, గౌరవం కూడా లేదు. ధరలు పెరుగుతున్న వాటికీ అనుగుణంగా వేతనాలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదు. వేతనాలు పెంచుమని ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు వర్తింపచేయాలి. శోభ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ... 20 ఏళ్ళుగా పని చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటుంది. పారితోషకాలు తగ్గిస్తామని చెప్పడం సరైంది కాదు. తగ్గిస్తే ఊరుకోం. సుప్రీం కోర్ట్ తీర్పు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా కనీస వేతనాలు చెలంచకుండా ఆశ వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తుంది. ఏ.ఎన్సి.సి టార్గెట్స్ తో ఏ.ఎన్.ఎం లు.. మెడికల్ ఆఫీసర్ లు ఇబ్బందులు గురిచేస్తున్నారు. సబ్ సెంటర్ డ్యూటీలను తీసివేయాలి. జిల్లా మాత శిశు ఆసుపత్రిలో ఆశ వర్కర్లకు కేటాయించిన ప్రత్యేక గదిని ఆశాలకు ఇవ్వాలి. పి హెచ్ సి లలో ఆశా వర్కర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రతి నెల జీతం రిపోర్ట్ చేసే ఏ.ఎన్.ఎం లల్లో కొంతమంది ఆశాలతో వారి రిపోర్ట్ లు కూడా ఆన్లైన్ చేస్తేనే జీతం చేస్తామని బెదిరిస్తున్నారు. ఆశాల పట్ల అధికారుల బెదిరింపులు ఆపాలి. ప్రతి నెల నెల వేతనాలు, అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి ప్రకాష్ సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు, చల్లూరి దేవదాస్, అంబటి లక్ష్మణ్ సిఐటీయు మండలల కన్వీనర్లు, పాయిరాల రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి , సరోజ, విజయలక్ష్మి కవిత, లీలావతి, సువర్ణ, అరుంధతి, లక్ష్మి, ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

**- ముధోల్ సీఐ మల్లేష్**

ముధోల్,25ఆగస్టు(తెలంగాణ పత్రిక)



ఈ నెల 27 నుంచి నిర్వహించ నున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలని ముధోల్ సీఐ మల్లేష్ అన్నా రు. సోమవారం ముధోల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల గణపతి మండప నిర్వాహకులకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణ పతి మండపాలు ఏర్పాటు చే సే నిర్వాహకులు ఆన్లైన్లో అన్ని వివరాల తో అనుమతి తీసుకోవాలని సూచిం చారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమె రాతో పాటు ఇద్దరు నిర్వాహకులు కచ్చితంగా ఉండాలన్నారు. నిమజ్జ నం ఉత్సవాల్లో ప్రభుత్వ నిబంధన మేరకు సౌండ్ స్పీకర్లను పెట్టుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాల ని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్స వాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు రోళ్ల రమేష్,మాజీ సర్పంచ్ బోయి డి అనిల్,మాజీ ఎంపీటీసీలు పోతన్న యాదవ్,ఎజా జుద్దీన్, వీడీసి అధ్యక్షులు విట్టల్, నా యకులు కిషన్ పటేల్, పతంగి కిషన్, కోరి పోతన్న, ఖలీద్ ప టేల్,రావుల గంగారెడ్డి, మోహా న్ యాదవ్,జీవన్ , మండపాల నిర్వా హకులు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎంపికైన టీజీజెఎసి చైర్మన్,కో చైర్మన్ కు ఎంపీడీవో సన్మానం

ఊరుకొండ ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు ఎంపీడీఓ కార్యాలయంలో కల్వకుర్తి డివిజన్ టీజీజెఎసి చైర్మన్ గా ఎన్నిక కాబడిన సురేష్ పంచాయతీ కార్యదర్శి రేవల్లి, కో చైర్మన్ గా పంచాయతీ కార్యదర్శి బొమ్మరాసిపల్లి ని అభినందిస్తూ ఈ. కృష్ణయ్య, ఎంపీడీఓచే ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులతో సుహృద్భావంతో మెలగుతూ, అందరి సహకారంతో టీజీజెఎసి చైర్మన్ భాద్యతలు సక్రమంగా నిర్వర్తించగలరని ఆశాభావం వ్యక్తపరచడం జరిగింది. అలాగే ఊరుకొండ మండలం నుండి ఈ పదవికి ఎంపిక కావడం గర్వకారణం అని అభినందించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో లక్ష్మణ్ ఎంపీఓ, లక్ష్మమ్మ పర్యవేక్షకులు నర్సింహా, ఏపీఓ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు పలు పార్టీ నేతల పరామర్శ



కరీంనగర్ టౌన్,రాపాక శంకర్,ఆగస్టు25(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పరామర్శించారు.ఆరు రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా సోమవారం కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లో గల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, ఆ పార్టీకౌన్సిల్ సభ్యులు అందె స్వామి, పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమళ్ళ సమ్మయ్య, బోయిని తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ, డిసిసి మాజీ అధ్యక్షుడు,కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత జువ్వాడి నర్సింగరావు, కిమ్స్ రవీందర్ రావు,పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ ముదిరాజ్ జొన్నల రమేష్ మాదాసు శ్రీనివాస్ కూడలి దామోదర్, గజ్జెల స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, టిడిపి ఆర్టిఐ విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దాసరి రామకృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని కోటి, పార్టీ నాయకులు దొంత రమేష్ జిల్లెల్ల తిరుపతి గౌడ్ మిడిదొడ్డి రాజు తదితరులు పరామర్శించారు.

# నారక్కపేట బిఆర్ పార్టీ యూత్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక



నల్లబెల్లి ఆగస్టు 25 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు బిఆర్ పార్టీ కి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినారు వీరికి నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినారు,పార్టీ లో చేరినవారు గొర్రె అఖిల్ పరికి కుమారస్వామి మామిడి దిలీప్గోపు హరి మాట్ల ప్రసాద్ చేరినారు. ఈ కార్యక్రమం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఇస్తారు శేఖర్ మండలం ఉపాధ్యక్షులు అంగోత్ పూల్ సింగ్ కార్యదర్శి జెట్టి రామూర్తి యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పూరషోత్తం సురేష్ బిసి మండలం అధ్యక్షులుర ఘుపతి ఉపాధ్యక్షులు కుంచాల రాజు నారక్కపేట మాజీ ఉపసర్పంచ్ వడ్లురి రమేష్ మాజీ ఎంపీటీసీ గుండాల రాజాకొమురయ్య గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు శివ నాయకులు గజ్జి క్రాంతి మామిడి శ్రవణ్ నరేష్ మాట్ల శ్రీకాంత్ చిలపాక బాను బొచ్చు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కరెంట్ సక్రమంగా సరిపడం కావడం లేదని సబ్స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించిన చౌదర్పల్లి గ్రామస్తులు

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 25)



తమ గ్రామంలో కరెంటు సక్రమంగా రావడంలేదని కరెంటు సక్రమంగా సరపర చేయాలని కోరుతూ చౌదరిపల్లి గ్రామస్తులు రేగోడు సబ్స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే కరెంటు సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చేయాలని కోరారు. ఈ విషయంపై కరెంటు ఏఈ యాసీన్ అలీ ని వివరణ కోరగా పై అధికారుల ఎలా ఇవ్వమంటే అలాగే సరఫరా చేస్తున్నాం అని ఏ ఈ తెలిపారు.

# ఇండ్ల స్థలాల కోరకై తహసిల్దార్ కు వినతి

ముధోల్,25ఆగస్టు(తెలంగాణ పత్రిక)



జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు వెంక గారి భూమయ్య, కొండూరి రవీందర్ పిలుపు మేరకు మం డలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలతకు జర్నలిస్టుల సమస్య లను తీర్చాలని వినతిపత్రాన్ని సోమవారం ముధోల్ మండల జర్నలిస్టులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడు తూ ప్రభుత్వానికి ప్రజలకు వా రధిగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ను ఇప్పించాలన్నారు. గ్రామ గ్రామా న తిరుగుతూ పేరుకుపోయిన సమ స్యలను పత్రిక రూపంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్క రించే విధంగా జర్నలిస్టులు చేస్తున్నారన్నారు. దీంతో స్పం దించిన తహసీల్దార్ ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీ సుకెళ్తానని తెలియజేశారు.ఈ వినతిపత్రం అందజేసిన వా రిలో టియూడబ్ల్యూజే జిల్లా కా ర్యవర్గ సభ్యులు పీసర శ్రీనివా స్ గౌడ్, సభ్యులు షఫీ ఉల్లా ఖాన్, అబ్బూ, చంద్రమణి,రా హుల్, సునీల్,విజయ్,శరత్ నాగేష్ గంగారెడ్డి, విజయ్,శివ, జీవన్ తో పాటు తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## లిబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

మెదక్ జిల్లా.చిన్న శంకరం పేట. ఆగస్ట్ 25 (తెలంగాణ పత్రిక )



చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన కొలుపుల మైసయ్య మృతి చెందిన విషయం తెలిసుకొని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గారు వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ యాదగిరి యాదవ్ చిన్న శంకరంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, పోచయ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ గౌడ్ గోండా స్వామి మాజీ ఎంపీటీసీ ఏమ వెంకటేశం బాగా రెడ్డి రవీందర్ రెడ్డి కర్రే రాజు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ లను విడుదల చేయాలని తహసిల్దార్ వినతి



ముధోల్,25ఆగస్టు(తెలంగాణ పత్రిక)

గత ఐదు నెలల నుండి రేషన్ డీల ర్లకు కమిషన్ లు రాక అనేక ఇబ్బం దులకు ఎదుర్కొంటున్నామని మం డల డీలర్ల అధ్యక్షులు ఈస్సాన్ హైమద్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తహసిల్దా ర్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఐదు నెలల నుండి కమిషన్ లను వేయక పోవడం తో అప్పుల పాలవుతున్నామన్నారు. రాష్ట్రంలో 17200 మం ది రేషన్ డీలర్లు ఉన్నా రన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ బియ్యం ప్రజల కు అందజేశామని,ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్లను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో రేష న్ డీలర్లు శ్రీనివాస్,బోజరామ్, నిజాముద్దీన్, భూమన్న, గంగా రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు.

## చందూరు అభ్యాసకు యాభై వేలు ఆర్థిక సాయం



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 25.



కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామానికి చెందిన గౌతం కుమార్ కుమార్తె అభ్యసకు గత 20 రోజుల నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ హాస్పటల్లో వైద్యం కొరకు చేరడం జరిగిందన్నారు. డాక్టర్లు ఆమెను వైద్య పరీక్షలు చేసిన అనంతరం 20 లక్షల వరకు ఖర్చు అయితుందని అభ్యస తల్లిదండ్రులకు తెలిపారు. వారు పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో పోతంగల్ గ్రామానికి చెందిన డాక్టర్ సీతాలే రమేష్. అభ్యస ఫోటోతో పాటు ఆమె వివరాలను ఆయన ఫోన్ స్టేటస్ లో పెట్టుకోవడంతో ఆమె ఫోటో చూసిన సితాలే రమేష్, స్నేహితులు యువకులు ఆయనకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా 50 వేల రూపాయలను పంపడం జరిగిందని రమేష్ తెలిపారు.. ఫోన్ పే ద్వారా వచ్చిన డబ్బులను వారి కుటుంబానికి అందజేసి ఆమె కిడ్నీ సమస్యతో త్వరగా కోలుకొని వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనం గడపాలని కోరుకున్నాడు. ఆయన చేపట్టిన కార్యక్రమాల ద్వారా ఆరు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. నేటికీ 17 కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఆయన వెంట దండు భూమయ్య ఆనంద్ బోనిగే గంగాధర్ గంగుల విట్టల్ విలాస్ శ్రీనివాస్ మహేందర్ బోధన్ హనుమంతు సాయిలు శంకర్ తదితరులు ఉన్నారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ ప్రజా హిత యాత్ర....పిచ్చి యాత్ర. "కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర"జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే. మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా? గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? బైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా? 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ గారు, బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్ దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం బండి సంజయ్ ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు. 1.కరీంనగర్ నుండి వరంగల్ వరకు 4 లేన్ విస్తరణ కోసం ....రూ.2,146 కోట్ల 86 లక్షలు. 2.ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం... రూ.578 కోట్ల 85 లక్షలు తెచ్చిండు 3. ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండు. 4.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం..రూ.154 కోట్ల 74 లక్షలు 5. %జ=×ఖీ% (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్లకుపైగా తెచ్చిండు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు తెచ్చిండు. 7.శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హెూదా తీసుకొచ్చిండు. 8.ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హెూదా తెచ్చిండు. 9.కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండు 10. రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించిండు. 11.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడు. 12.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు...నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో... కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి. 13. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులిచ్చినం. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం... రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడు... బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది?తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా. దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా? నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే... బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు? తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? ... సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ గారిని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా.

# మహిళలు హక్కులను సాధించుకోవాలి

**-సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సేవలు ప్రశంసనీయం**

**-స్త్రీలు హింసకు వ్యతిరేకంగా పోరాడాలి**

**-ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్**

పరకాల నియోజకవర్గం ఆగస్టు 25 తెలంగాణ పత్రిక






మహిళలు సంఘటితంగా ఉద్యమిస్తూ తమ హక్కులను సాధించుకోవాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం గీసుగొండ మండల కేంద్రంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ (ఎస్ వై వో)ఆధ్వర్యంలో స్త్రీలపై జరుగుతున్న దాడులు-నిర్మూలన అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరైనారు. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా విచ్చేసిన మాదాసి సురేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పట్ల చులకన భావం,వివక్షత ఏర్పడి వారిపై నిరంతరం గృహహింస, దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలు,హత్యలు,భ్రూణ హత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు పౌర సమాజం పై ఉన్నదని గుర్తు చేశారు. స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సఖి కేంద్రాల ఏర్పాటు ద్వారా చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని కొనియాడారు. స్త్రీలు తమ హక్కుల సాధనతో పాటు సమస్యలపై నిరంతరం సంఘటితంగా పోరాడుతూ అమరుల ఆశయమైన సమ సమాజం కోసం పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు కవిరాజ్,ఇందిరా,వాణి, అక్తర్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీఎం ఈశ్వర్,మహిళా సంఘాల నాయకురాళ్లు లలిత,ఉమ, కొమురమ్మ, కోమల,సునీత,సరిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం

కరీంనగర్ టౌన్,రాపాక శంకర్,ఆగస్టు 25(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారంనాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల, సంఘవిద్రోహవ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు.ప్రతి




మండపంలో కనీసం ఒక్క కెమెరా తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనరేట్ తరపున 50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలు చేయనున్నామని, వాటిని ముఖ్య కూడళ్లు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో



టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

ఇల్లంతకుంట ఆగస్టు 25 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్నది జనహిత యాత్ర కాదు పిచ్చి యాత్ర అని , కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర అని స్పష్టం చేశారు. జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడం వల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే అన్నారు. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేష్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.బండి సంజయ్ బీసీ కాబట్టే బిజెపి అధ్యక్ష పదవి నుండి తీసివేశారని మహేష్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముక్,



దొర అని మాట మార్చు మాట్లాడుతున్నాడు అన్నారు. మహేష్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలని పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే అన్నారు.మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క గ్రామపంచాయతీకైనా నయా పైసా అయినా



ఇచ్చింద, దేశంలో 20 నెలల్లో గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ నని, బండి సంజయ్ పై, బిజెపి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు మామిడి హరీష్ , బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్, ఎగుర్ల శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

-సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.
-డీజే లకు అనుమతులు లేవు.
-గణపతి మండప నిర్వాహక సభ్యులతో సమావేశం
-వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : పోలీస్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 25)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశం నిర్వహించినట్టు బోయినిపల్లి ఎస్ ఐ రమాకాంత్, తెలిపారు.ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ

కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24ఠ7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్



బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు.గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి.ప్రతి మండపం వాళ్ళు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి. అలాంటి ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా



ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు అలాంటి పోస్టులను చూసి సమయపాలన పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్, లని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ లకు శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బోయినిపల్లి ఎస్ ఐ రమకాంత్, అలాగే గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం సహకార సంఘం ఎదుట బిఆర్ఎస్ నాయకుల ధర్నా

వాంకిడి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):-

మండలంలో ఎరువుల కొరత నిరసిస్తూ సోమవారం బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో రైతులు స్థానిక సహకార సంఘం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వాంకిడి మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్ మాట్లాడుతూ...మండలం లో సకాలంలో రైతులకు ఎరువులు అందించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఖరీఫ్ కాలం ముగుస్తున్న ఇంకా రైతులకు సరిపడా ఎరువులు దక్కకపోవడం సిగ్గుచేటని అగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఎరువుల కొరత లేదని, ఎన్నడు రైతులు ఈ విధంగా ఎరువుల కోసం ధర్నాలు చేయలేదని వారు తెలిపారు. మండలంలో ఫర్టిలేజర్ దుకాణాల్లో ఒక్క ఎరువుల బస్తా 500 నుంచి 600 వరకు విక్రయిస్తున్నారని, వ్యవసాయ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహా రిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రం ప్రభుత్వాలకు స్పందించి రైతులకు సరిపడా ఎరువులు అందించి ,కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. సింగల్ విండో చైర్మన్



జబోరె పెంటు , వినోద్, మండల రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- కట్కూరి యాదగిరి, వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు



నంగునూరు, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):

ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కట్కూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అలవి కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాటిని గాలికి వదిలి చేతకాని పాలనను సాగిస్తోందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి రాజయ్య, దేవులపల్లి కనకయ్యలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల వేళలో వికలాంగులకు పెన్షన్ రూ.4 వేల రూ.6 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని ఆరోపించారు. వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వికలాంగులతో కలిసి సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానము హిండీ లెక్కింపు



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 25

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని శ్రీ దుబ్బారాజన్న దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం భాగంగా ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, రేనవేశన్ కమిటీ సభ్యులు, భక్తులు , హాజరు సభ్యుల సమక్షములో శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానము పెంబట్ల కోనాపూర్ నందు ఈ రోజు హుండీ లెక్కింపు చేయగా 15లక్షల 46వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయలు (రూ.15,46,421/-) అని కార్యనివాహానదికారి అనూష తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవాలయ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి , దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీపోరండ్ల శంకరయ్య , రేనరేషన్ కమిటీ సభ్యులు రంగు శంకర్ గౌడ్, పిన్నం సత్యం, పంగ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శులు,వాలంటీర్లు ,సేవాసమితి ,సారంగాపూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ మంజూరు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 25:

ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర పోస్ట్ మెట్రిక్ గిరిజన హాస్టల్ మంజూరు అయింది ఈ మేరకు కలెక్టర్ అనుదీప్ తురిశెట్టి నుంచి ఉత్తర్వులు జారీ చేశారు ఈ హాస్టల్లో గురుకుల పాఠశాల సమీపంలోని సి ఎల్ అర్ సి భవనంలో సెప్టెంబరు 1 నుంచి ప్రారంభించనున్నారు హాస్టల్



భవనం మరమ్మతులకు రెండు లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది హాస్టల్ మంజూరు కోసం ప్రిన్సిపల్ మీట కోటి సింహాచలం గత ఏడాది అక్టోబర్ నెలలో ఐటీడీఏ పీవో, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ తో మాట్లాడి హాస్టల్ మంజూరు చేయించారు ఈ మండలంలో ఎక్కువ గిరిజన ప్రజల నివసిస్తున్నారు దూర ప్రాంతాల నుంచి కళాశాలకు విద్యార్థులు రాలేక చదువులను మానేస్తున్నారు హాస్టల్ సౌకర్యం ఉన్నందున దూర ప్రాంతాల విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశం సమస్యను అధిగమించేందుకు ప్రిన్సిపాల్ సింహాచలం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎమ్మెల్యే ద్వారా హాస్టల్ ను మంజూరు చేయించారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి

-సంబంధత అధికారులకు సలహాలు సూచనలతో సమావేశం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,ఆగస్టు,25)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని 23 గ్రామాలలో వినాయక చవితి, మిలా దు నబి, పండుగలను పురస్కరించుకొని మండల స్థాయిలో పంచాయితీ రాజ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ శాఖల,అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మత సామరస్యంతో



వినాయక చవితి పండుగ ను నిర్వహించుకునేలా చర్యలు చేపట్టుటకు పంచాయతీ కార్యదర్శులకు సూచించనైనది.. ఇట్టి సమావేశములో మండల ఎంపీడీవో బీమ.జయశీల, అధ్యక్షతన, మండల నాయబ్ తహసీల్దార్ యన్ భుపేష్,పి ప్రకాష్ హెడ్ కానిస్టేబుల్ (పోలీస్), ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శి లు ఈ సమావేశములో పాల్గొనడం జరిగినది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## స్థానిక సంస్థ ఎన్నికలలో యస్.సి.లకు 15% రిజర్వేషన్, యస్.సి. వర్గీకరణ అమలు చేయాలి

-మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర సెక్రటరీ మోదుగు జోగారావు, దళిత, బహుజన సంఘాల జిల్లా కన్వీనర్ వేల్పుల. నరసింహారావు




కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరెట్:– ఈ రోజు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ డే లో జిల్లా డిప్యూటి కలెక్టర్ ను కలిసి భారత రాజ్యాంగం కల్పించిన 15%రిజర్వేషన్ భారతదేశంలో అమలు అవుతుందని, జీ.ఓ.నెం:03 కొట్టివేసిన ఈ ఏజన్సీ ప్రాంతంలో కూడా యస్.సి. లకు స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి., ఎం.పి.పి., వార్డు మెంబెర్ లలో 15% రిజర్వేషన్ అమలు, వర్గీకరణ ప్రకారం అవకాశం కలిపించాలని వినతిపత్రం అందజేసిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర సెక్రటరీ మోదుగు జోగారావు, దళిత, బహుజనుల జే.ఏ.సి. జిల్లా కన్వీనర్ వేల్పుల. నరసింహారావు.

## రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన విద్యార్థి

ముథోల్,25ఆగస్టు(తెలంగాణ పత్రిక)




నియోజకవర్గ కేంద్రమైన ముథో ల్ లోని శ్రీ సరస్వతి శిశు మంది ర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రుమ్మెల్ల యోగిత రా ష్ట్రస్థాయిలో పరుగు పందెం క్రీ డ పోటీలకు ఎంపికైనట్లు ప్రధా నాచార్యులు సారథి రాజు సో మవారం తెలిపారు. ఇటీవలే నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జి ల్లా స్థాయి పరుగు పందెం 60 మీ,600 మీటర్ల లో ఉత్తమ ప్ర తిభను మొదటి స్థానంలోని నిలిచిందన్నారు.ఈ సందర్భం గా విద్యార్థిని ప్రోత్సహించిన పీఈటిలు కైలాస్, శ్రీనివాస్ లను పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.దీంతో ఈ నెల 30,31 తేదీన మహ బూబ్ నగర్ జరిగే రాష్ట్ర స్థా యి పరుగు పోటీల్లో పాల్గొం టుందని ప్రధానాచార్యులు తెలిపారు.

## గణేష్ దుర్గామాత ఉత్సవాల మండపాలకు కరెంటు ఉచితం అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భక్తి భావంతో నిర్వహించే గణేష్,దుర్గామాత నవరాత్రి ఉత్సవాల,మండపాలకు ఉచితంగా కరెంటు ఇవ్వడం హర్షనీయమని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ,సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సాంస్కృతిక ఉత్సవాలను ఉత్సాహభరితంగా, కన్నుల పండుగగా జరుపుకునేందుకు వీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాల నిర్వాహకులకు కరెంటు భారం కాకుండా నిర్ణయించిందన్నారు. ఉచిత విద్యుత్తు నిర్ణయం ప్రకటించిన,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కి వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, మంత్రివర్గ సహచరులకు కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు, నవరాత్రి ఉత్సవాల నిర్వహకులు భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## యూరియా కోసం రైతన్నల ఆవేద



మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట.ఆగస్టు 25.తెలంగాణ పత్రిక

చిన్నశంకరంపేట మండలం చందంపేట %గ్రూాజూ% వద్ద యూరియా కోసం గత వారం రోజులుగా రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఉదయం 6 గంటల నుంచి వేలాది మంది రైతులు మండల కేంద్రానికి యూరియా కోసం తరలివచ్చి లైన్లో నిలబడ్డారు. ప్రభుత్వం ఓవైపు యూరియా కొరతలేదని చెప్తున్న మండలంలో మాత్రం యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా సమస్య లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్పస్వామి పడిపూజ

-ఉత్తర నక్షత్రం సందర్భంగా అభిషేకాలు..

నర్సంపేట ఆగస్టు 25 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది.అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర జాతకంతో జన్మించిన నేపథ్యంలో ప్రతీ నెల వచ్చే ఉత్తర నక్షత్ర గడియలు వస్తున్న తరుణంలో నర్సంపేట శ్రీ ధర్మ శాస్త దేవాలయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏడవ ఉత్తర నక్షత్ర ప్రత్యేక పడిపూజ నిర్వహిస్తున్నారు.దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డిలు ఆధ్వర్యంలో దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై హెూమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పడిపూజ,అభిషేకం,అన్నదాన దాతలుగా బండారి విజయలక్ష్మి దామోదర్,కుమారుడు శ్రవణ్,అలాగే జనగాం సుజాత మహేందర్ రావు, కూచన వనజ వేణుగోపాల్,దేశు రాధిక సంపత్ కుటుంబాల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా బృందం వేధ మంత్రోచ్చారణతో మహాదివ్య పడిపూజ చేపట్టారు.ముందుగా 18 కలశాల



పూజలు,మెట్ల పూజలు చేశారు.ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి నెయ్యి, తేనే,చక్కర,పంచాంతృతం,గంధం, విభూదితో అష్టాభిషేకాలు,కలశాభిషేకాలు చేపట్టారు. అనంతరం పుష్పాభిషేకం చేశారు.ఈ నేపథ్యంలో పదునెట్టాంబడిపై కర్పూర జ్యోతులతో వెలిగించడంతో భక్తులు మురిసిపోయారు.కళ్యాణరాముడు సురేష్,దొడ్డ వేణు,రంగనాథ్ బృందం ఆలపించిన భజన పాటలతో,భక్తుల శరణఘోషతో దేవాలయ ప్రాంగణం ఎంతగానో మారుమ్రోగింది.అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతలు ట్రస్ట్ సభ్యులలో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,దోమకుంట్ల నందయ్య గురుస్వామి, శ్రీరాం ఈశ్వరయ్య ఇరుకుల్ల వీరలింగం,భూపతి



లక్ష్మీనారాయణ,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్,గంధం నరేందర్,వజినపెల్లి శ్రీనివాస్,దొడ్డ వేణు,అనంతుల రాంనారాయణ, మల్యాల రాజు,మల్యాల ప్రవీణ్,శ్రీరాం కిరణ్,బాదం అనిల్ ,తుమ్మలపెల్లి సురేందర్,బాదం రంజిత్,మాలె రాజేష్,మాలె సరేష్,దొడ్డ మనోహర్, సైపా రవి,రాంచందర్,కర్ణాకర్,శ్రీనివాస్,బండారి శ్రావణ్,వంగేటి గోవర్ధన్,మద్దేనపెల్లి సత్యనారాయణ, పబ్బా శ్రీనివాస్,ఆకుల ప్రభాకర్,బిట్స్ స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్,కాకతీయ గ్రాడ్యుయేట్ కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వంగాల ప్రేమ్ సాగర్ రెడ్డి, గురుస్వాములు సంజీవ రావు,బొట్ల నాగరాజు, యాదగిరి,అనిల్,గంగిశెట్టి శ్రీనివాస్,ఆలయ గుమస్తా దేశి రాము అర్చకులు ఫ్రాన్స్,శివాంకిత్,ఆనంద్,తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సి పి ఆర్ ద్వారా ప్రాణాలు కాపాడుధాం

-మన గుండె పదిలం గుండెను కాపాడుదాం

-గుండె వైద్య నిపుణులు డాక్టర్.రాజేష్

-స్థానిక ఎస్ ఐ చైతన్య కిరణ్

-ఎంఈఓ మానేయ

తెలంగాణ పత్రిక ఆగస్టు 25

రాయికోడ్ లో సిపిఆర్ విధానం ద్వారా ప్రాణాలు కాపాడదామని మన గుండె పదిలం గుండెను కాపాడుదామని హెూప్ న్యూరో కార్డియాలజీ హాస్పిటల్ వైద్యులు రాజేష్, స్థానిక ఎస్ ఐ చైతన్య కిరణ్అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో సిపిఆర్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి సమాజంలోఎంతోమంది చిన్నపిల్లల నుంచి మధ్య వయస్కులు ,వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ తో



మరణిస్తున్నారని అన్నారు.ఒక వ్యక్తికి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న వ్యక్తులు ఆయనను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న తర్వాత సిపిఆర్ విధానాన్ని అవలంబించాలని అది ఏ విధంగా చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానంపై అవగాహన ఉన్నవారు గుండె నొప్పి వచ్చిన వ్యక్తిని కాపాడి అంబులెన్స్ లో కానీ అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమం హెూప్ న్యూరో కార్డియాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి లక్షల మందికి సిబిఆర్ విధానం ద్వారా అవగాహన



కల్పించాలని వారి ప్రాణాలను కాపాడాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ మానయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు రాములు, రాచయ్య స్వామి,హెూప్ న్యూరో యాజమాన్యం టి శ్రీనివాస్ బి శ్రీనివాస్ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మంజులవాని, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కళాశాల స్పెషల్ ఆఫీసర్ దీపిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు25 తెలంగాణ పత్రిక

ఎస్ వి కాలనీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం హనంకొండ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో వికాస తరంగిణి కార్యవర్గ ఆదివారం కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం గురించి ఉమ్మడి వికాస తరంగిణి శాఖల సభ్యుల వారికి సూచనలు ఇచ్చారు మిమి గ్రామాల్లో ఇల్లు ఇల్లు సందర్శించి కుటుంబంలో ఆరోగ్యము గురించి తెలుసుకొని ప్రాధమిక పరిక్షలు చేసిన అనంతరం వ్యాధి ఎ స్టేజి లో ఉన్నది అనేది హాసుపత్రి డాక్టర్ లు నిర్ధారణ చేసి చికిత్స కై పూర్తి ఉచితంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి విధి విధానాలతొ మొదటి స్టేజి లో క్యాన్సర్ ని గుర్తి0చి ఆరోగ్యం బాగుపచే లక్ష్యంగా వికాస తరంగిణి వారు



సైనికులుగా పని చేయాలనీ ఒక లక్ష పై మందికి ప్రధమ చికిత్స కు రావాలని ఉదాహరనకు గుట్కా, తంబాకు తినేవారు, ఆల్కహాల్, సిగరెట్ అలవాటు ఉన్న వారికి మహిళలో ఎన్నో రుగ్మతలు ఉ0టాయి, ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని వారికీ క్యాన్సర్ వేరే వ్యాధులు వచ్చే అవకాశాలు ఉ0టాయని చెప్పారు, వరంగల్ లో వికాస తరంగిణి పని చేస్తే అది ప్రారంభ పునాది దిగ్విజయం అని జీయర్ స్వామి వారు చెప్పారు, కార్యక్రమం లో వివిధ శాఖలు నర్సంపేట, తిరుమళాయ పాలెం, గుండెప్పాడు, ఆత్మకూర్, ఖాజిపేట, వరంగల్, హనంకొండ,



ధర్మారం, ఉమ్మడి వరంగల్,. ములుగు కార్యకర్తల సమక్షంలో ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ కి సంబంధించిన డాక్టర్స్ వారి బృందం వికాస తరంగిణి శాఖల సమక్షంలో గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తేకుసుకొని క్యాన్సర్ పై అవగాహనా వ్యాధి బాధితులను గుర్తించి బాధ్యతలు తీసుకున్నారు.. ఇట్టి కార్యక్రమం లో అందరూ కూడా కంకణ బద్దులై సమాజ సేవలో ఉండాలని చెప్పారు. ఆనంతరం కార్యక్రమం ప్రసాద వితరనతొ కార్యక్రమం సుసంపన్నం ఐనది

# సెంటర్ పాయింట్ వద్ద రోడ్ల పైనే పార్కింగ్

-వాహనదారులకు,ప్రజలకు తప్పని ఇబ్బందులు

-మారని పలు షాపుయజమానులు ధోరణి

-చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

తెలంగాణ పత్రిక ఆగస్టు 25

నగరంలో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో స్థానిక ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ పరిధిలో సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్,మార్కెట్ రోడ్,బాపూజీ నగర్,బోయిన్ పల్లి చౌరస్తా మెయిన్ రోడ్ లో కమర్షియల్ సంస్థలు రోడ్లపైనే పార్కింగ్. బోయిన్ పల్లి యూనియన్ బ్యాంక్,రావేరా వైన్స్,సెవెన్ టెంపుల్స్ రోడ్ లో సిరికర్రీ పాయింట్,సుఖీ రెస్టారెంట్,బాపూజీ నగర్ చౌరస్తా పెట్రోల్ పంప్ ఎదురుగా షాపులు, బోయిన్



పల్లి మార్కెట్ రోడ్డుపై ఆకుకూరల వ్యాపారస్తులు,తోపుడు బండ్లు పై పళ్ళు వ్యాపారాలు రోడ్డుపైనే,సెంటర్ పాయింట్ వద్ద జై బాలాజీ సత్యనారాయణ మిఠాయి షాప్, మహావీర్ టిఫిన్ సెంటర్,సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద పలు వ్యాపార సంస్థలు రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని వాణిజ్య కార్యకలాపాలు సాగిస్తూ,లాభాలు



పొందుతున్నాయి.ఫలితంగా ఈ రోడ్లు పైనే పార్కింగ్ తో రాక పోకలు సాధించాలంటే వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది.దీనిపై సంబంధిత బోర్డ్ అధికారులు, ట్రాఫిక్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి అన్ని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి**

**-సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన దాదాపు 70 మంది బిఆర్ఎస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

పరకాల నియోజకవర్గం ఆగస్టు 25 తెలంగాణ పత్రిక



పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ భవాని నగర్ తన నివాసం యందు సంగెం మండలం గవి చర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని తెలిపారు.గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు గ్రహించారు" అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ నచ్చుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు ముప్పు సమ్మయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ బర్ల సాంబయ్య, వెలిశాల రవి, ముప్పు రమేష్,రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ వార్డ్ మెంబర్ రావుల బిక్షపతి, కుమారస్వామి, సాయిలు, శ్రీనివాస్, దాదాపు 70 మంది పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సోమిడి అంజన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యూరియా కొరతపై రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

నల్లబెల్లి ఆగస్టు 25 తెలంగాణ పత్రిక



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం రోజు నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది..రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు,నల్లబెల్లి మండలంలో రైతులు యూరియ కోసం అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు.బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు..నల్లబెల్లి మండలం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం,మేడే పల్లి పాక్స్ సెంటర్లో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతు సునావత్ కిషన్ గాయపడి హాస్పటల్లో అడ్మిట్ అయినా పట్టించుకోని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదు..మండలంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి, ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును అందుకున్నది కేసీఆర్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.కావాలనే ఉద్దేశంతో మండలంలో ఉన్న వ్యవసాయ అధికారులు యూరియాను కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తూ, సామాన్య రైతులను ఇబ్బంది పడుతున్నారు, రైతులు 10 ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులువచ్చారు...రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, డాక్టర్ బానోతు సారంగపాణి, పి ఎ సి ఎస్ ఛైర్మెన్ చెట్టుపల్లి మురళీధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, క్లస్టర్ ఇంచార్జి లు ఇంగ్లీ శివాజీ, మామిళ్ళ మోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణిలో కారుణ్య నియామకాలను ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ,ఎఐటియుసి మరియు ఐఎన్టీయూసీ సంఘాలు

**-టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, తుమ్మ శీను ఆరోపణ**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. టీబీజీకేఎస్ కార్పొ రేట్ ఆఫీసులో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ,కార్మికులను మభ్యపెడుతూ మళ్లీ కార్మికులకులను మభ్యపెడుతూ చేసే ప్రయత్నం చేస్తున్నాము అంటూ కపట నాటకాలు ఆడుతు కార్మికులను కలుస్తున్న ఏఐటీయూసీ మరియు ఐఎన్టీయూసీ నాయకులు. గతంలోనూ కారుణ్యా నియమకాలను ఎత్తివేసే విధంగా చేసింది ఈ సంఘాలే, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు కేసీఆర్, కార్మికుల అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకొని కారుణ్యా నియమాకాలను అమలు చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీది. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలుతేదీ:28-08-2025 రోజున బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్ ఓ డి. లకు వినతి పత్రాలు సమర్పించుట తేదీ:29-08-2025 రోజున అన్ని ఏరియాల జిఎమ్ లకు వినతి పత్రాలు సమర్పించుట. తేదీ:02-09-2025 రోజున సాయంత్రం 3.30 గంటలకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు,ధర్నా, ,డిమాండ్స్, 1)వాస్తవ లాభాలపై 35% వాటాను ప్రకటించాలి. 2)కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలి, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలి. 3)అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి. 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలి 4)జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్(ఇన్వాలిడేషన్)చేయాలి 5)వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలి 6)సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలి 7)కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలి 8)మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి 9)35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10. వ క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి ఈ సమావేశంలో పాల్గొన్న

కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీను , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ ,పిట్ సెక్రటరీ సూర్యనారాయణ, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ వశీకర్ల కిరణ్ కుమార్ , సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్ , మాదాసు ఈశ్వర్, గిన్నారపు ఎంటెక్ మహేందర్, ఎల్తి వెంకట్, రవి వర్మ. తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన వేదశ్రీకి ఘన సన్మానం




మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట్.ఆగస్టు 25. (తెలంగాణ పత్రిక )

చిన్న శంకరంపేట్ మండలం చందంపేట ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించి ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో "అరుణ్ కమల్ ఔర్ మంగలేష్ దబ్రాల్ కె కావ్యక సామాజిక అద్యాయన్" అనే కావ్యంలో గౌరవ డాక్టరేట్ సాధించిన వేదశ్రీకి పాఠశాల తరఫున జడ్పీహెచ్ఎస్ చందంపేట ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు .వేదశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి డాక్టరేట్ సాధించడం ప్రేరణదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివకుమార్ మరియు స్వామి రాజులు పాల్గొన్నారు

## టిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రేగుల రాజేందర్



చొప్పదండి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ముదిరాజ్ పౌరుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, సోమవారం రేగుల రాజేందర్‌కు టిఎంపిఎస్ ఉపాధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రేగుల రాజేందర్ మాట్లాడుతూ, "ముదిరాజ్ సమాజ సమస్యల పరిష్కారానికి కట్టుబడి నిరంతర పోరాటం చేస్తాను. అభివృద్ధి, రాజకీయ చైతన్యం వైపు ముదిరాజులను నడిపించడానికి కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు.

## నూతన గ్రామపంచాయతీ అంగన్వాడి భవనాలు శంకుస్థాపన

**-శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**



తెలంగాణ పత్రిక,వేములపల్లి ఆగస్టు 25:

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో సోమవారం శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో 32 లక్షల వ్యాయంతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ 20 లక్షలు, అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలు భవనాలను ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు అందుకుంటుంది అని అన్నారు. అలాగే మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల మాజీ ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, మండల అధ్యక్షులు మాలికాంతరెడ్డి, రావు ఎల్లారెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పేరెల్లి నగేష్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, దైద గిరి,సతీష్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ల యూనియన్ జిల్లా అధ్యక్షులు అంకెపాక జనార్ధన్,అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్లో శ్రమదానం

**-పాల్గొన్న ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్,**

**-జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 25




కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఎస్సీ బాలుర హాస్టల్ లో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు,నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొనడం జరిగింది.ప్రజల్లో సేవాభావం పెంపొందించడమే ఈ శ్రమదానం కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. గ్రామాభివృద్ధి,సమాజ అవసరాలకు తోడ్పడే దిశగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో కలసికట్టుగా ఉంటుంది..ద

## బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని సైకిల్ యాత్ర



పెద్దపల్లి జిల్లా,ఆర్.సి.ఆగస్టు 25 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)

పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని తువ్వ సతీష్ యాదవ్ ఆద్వర్యంలో సోమవారం సైకిల్ యాత్ర నిర్వహించారు. బసంత్ నగర్ నుండి పెద్దపల్లి కలెక్టరేట్ వరకు సైకిల్ యాత్ర కొనసాగించారు.అనంతరం జిల్లా కలెక్టరు కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం అందజేశారు. పాలకుర్తి గ్రామ పంచాయితీ నుండి వేరుగా ఏర్పడ్డ బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం లేదని సతీష్ కలెక్టరుకు వివరించారు.వెంటనే నిధులు మంజూరు చేసి నూతన పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని కలెక్టరును కోరారు. ఆయన వెంట మద్దతుగా మాజీ ఎంపీటీసీ పాత రవీందర్,వేల్పుల రాయమల్లు,గాండ్ల ప్రసాద్, కనుకయ్య, సత్తమ్మ, భారతి, రేణుక, మల్లమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామ పంచాయితీ భవనం నిర్మాణానికి యాత్ర చేపట్టిన సతీష్ ను పలువురు అభినందించారు.

## రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని వినతి పత్రం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 25:



ఏన్కూరు మండలంలోని రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు కు వినతి పత్రం అందజేశారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమిషన్ రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే ఐదు నెలల కమిషన్ విడుదల చేయాలని వారు కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులకు కనుగుణంగా ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల వారిగా బియ్యం పంపిణీ చేశామని. తర్వాత జూన్,జూలై, ఆగస్టు నెలల కు సంబంధించిన బియ్యాన్ని ఉదయం నుంచి రాత్రి వరకు పారదర్శకంగా పంపిణీ చేశామన్నారు. కమిషన్ ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరు భద్రయ్య, బానోతు లచ్చు, డీలర్లు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పకృతి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి




నల్లబెల్లి ఆగస్టు 25 తెలంగాణ పత్రిక

కస్తూర్బా గాంధీ నల్లబెల్లి పాఠశాలలో పర్యావరణహిత గణపతి విగ్రహాల తయారి కార్యక్రమం ఘనంగా ప్రధాన ఉపాధ్యాయురాలు ఆవుల సునీత సమక్షంలో ఈసిఓ-క్లబ్ ఇంచార్జి టీచర్ ఆర్. జామున రాణి విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మట్టి, గోధుమ పిండి, పసుపు, విత్తనాలతో సహజరంగులను వాడి అందం అయిన గణేష్ విగ్రహాలను తయారు చేశారు. బదులుగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు మట్టి గణేష్ లను తయారు చేయాలని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యు - మురాలు మాట్లాడుతూ "మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడు కుంటూనే ప్రకృతి రక్షణకు ప్రాదాన్యం ఇవ్వాళిఅని ప్రదానోపాద్యాయురాలు తెలిపారు. ఈ సి ఓ - క్లబ్ విద్యార్ధులు ముందుండి నడిపించగా ప్రొత్సహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు చివరగా విద్యార్థ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని సంకల్పం వ్యక్తులక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుల బృందం, విద్యార్థులు, పాల్గోన్నారు

## దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఎరువుల కోసం రోడ్డెక్కించిన రైతు ద్రోహి రేవంత్ సర్కార్

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)ఆగస్టు 25



రైతులకు సరిపడా యూరియా వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని రైతన్నల పక్షాన జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేసి అనంతరం తహసీల్దార్ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండలం భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు తేలు రాజు ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి మాజీ ప్యాక్స్ చైర్మన్ సత్య0 రావు,సీనియర్ నాయకులు ఎండబెట్ల ప్రసాద్,అత్తినేని నరేష్ సాంబారి గంగాధర్ ,శాతాల రమేష్ చుక్క అంజి,బాధినేని వెంకటేష్ భూక్యా గంగాధర్, తిరుపతి మాజీ సర్పంచులు బైరి మల్లేశం, గుర్రం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీజే పర్మిషన్ ఇవ్వాలని వినతి పత్రం అందజేత

-డిజే యూనియన్ కమిటీ సభ్యులు.

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 25.



కోటగిరి ఉమ్మడి మండలంలోని గణేష్ మండపాల వద్ద డిజె ఏర్పాటు చేసుకొనుటకు గణేష్ నిమజ్జనం రోజున (భరత్) ర్యాలీ తీసుకొనుటకు పర్మిషన్ ఇవ్వాలంటే తహసిల్దార్ గంగాధర్ కు, ఎస్సై సునీల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి మండలాలలోని డీజే నడుపుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నామన్నారు గణేష్ మండపాల వద్ద పర్మిషన్ ఇవ్వని ఎడల డీజే నడిపే వారి కుటుంబాలకు ఆర్థిక భారం ఎక్కువైతుందన్నారు. పలు డిమాండ్లతో, పలు ఆంక్షలు విధించి పర్మిషన్లు ఇవ్వాలని వారు వినతి పత్రం ద్వారా తహసిల్దార్ కు స్థానిక ఎస్సై కు తెలియజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాల్గొన్నవారు ఉమ్మడి మండలాల డి జే యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను తక్షణమే అమలు చేయాలి

-తహసిల్దార్ నాయకుల వినతి

ముధోల్, 25ఆగస్టు(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తహ సిల్దార్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఆదేశాల మేరకు తహసిల్దార్ శ్రీ లతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలను గుర్తించి నష్ట పరిహారం అందజేయాలన్నా రు. ఇప్పటివరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. అర్హులైన వారిని గుర్తించి కొత్త పింఛన్లను మంజూరు అయ్యేవిధంగా చూ డాలని పేర్కొన్నారు. ఇండ్లు లే ని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇంటి స్థలాల ను తక్షణమే అందజేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్, దేవోజీ భూ మేష్, ధర్మపురి శ్రీనివాస్,జీవ న్, మోహన్ యాదవ్, లడ్డు పో తన్న, శంకర్,బత్తి నోళ్ళ సాయి , సోషల్ మీడియా కోఆర్డినేటర్ దర్బార్ నరేష్,అనిల్ ,నాయకులు ఉన్నారు.

## పేదల సంక్షేమానికి నిరంతరంగా కృషి చేస్తా

- ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్:25జూలై(తెలంగాణ పత్రిక)

పేదల సంక్షేమానికి నిరంతరం గా కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నా రు.సోమవారం బైంసా పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో సీఎం సాయి నిధి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయానిధి కి దర ఖాస్తులు చేసుకున్న సకాలం లో చెక్కులను పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసు కుం టున్నట్లు తెలిపారు. ఇప్ప టి వరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చెక్కుల ను పెండింగ్ లో లేకుండా ఎప్పటిక ప్పుడు లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు. ప్రజా సంక్షేమ తన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముధోల్ మండల బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు సతీష్ రెడ్డి,లడ్డు పోతన్న,బాలుతో పాటు తదితరులున్నారు.

## గెజిటెడ్ హెచ్ఎం సాంబమూర్తిని ఘనంగా సత్కరించిన కొడిమ్యాల పీఆర్టీయూ టీఎస్

కొడిమ్యాల, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతిని పొందిన సాంబమూర్తిని పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ సోమవారం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొడిమ్యాలలో హెడ్మాస్టర్ల సమావేశ సందర్భంలో నిర్వహించారు.సాంబమూర్తి ఇటీవల స్కూల్ అసిస్టెంట్ హోదా నుండి గెజిటెడ్ హెచ్ఎంగా పదోన్నతి పొంది తిప్పాయిపల్లి పాఠశాలలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి అయిత శ్రీనివాస్, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బూట్ల రాజామల్లయ్యలతో కలిసి సాంబమూర్తిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్,మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ ఎదుగేందుకు హెచ్ఎం సాంబమూర్తి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ముల్క శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తైదల అంజయ్య, నాయకులు సదయ్య, రాజేశం, గెజిటెడ్ హెచ్ఎంలు విజయేంద్ర, శ్రీనివాస్ రాజు, ఏనుగు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న హైద్రాబాద్ లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

-సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టియు. నాయకులు రీజినల్ కార్యదర్శి ఎన్ సంజీవ్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణిలో సుమారు 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెరుగుదల, చట్టబద్ధహక్కులు,లాభాల వాటలో 15% చెల్లించాలని తదితర సమస్యలపై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ సదస్సు కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దీన్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్, మాట్లాడుతూ సింగరేణిలొ కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి, వేతనాలు అమలు చేయాలని,2024-25 సంవత్సరపు వార్షిక లాభాల్లో పదిహేను శాతం బోనస్ కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై సెప్టెంబర్ 7న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ రాష్ట్ర సదస్సుకు ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ అపర్ణ(ఢిల్లీ) కామ్రేడ్ బాలన్ ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు( కర్ణాటక హైకోర్టు న్యాయవాది, ఐఎఫ్టియు జాతీయ ప్రధానకార్యదర్శి టి. శ్రీనివాస్,ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ సదస్సులో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు. తీ శరత్. అవినాష్. శ్రీనివాస్. వెంకటేశ్వర్లు. అశోక్. నరేష్. సర్వీస్. రామన్న. సదానందం. తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ఓ.బీ.సీ.లకు రిజర్వేషన్లు కల్పించిన పితామహుడు బిపి మండల్

వాంకిడి, ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో సోమవారం మండల్ కమిషన్ చైర్మెన్ బి పీ మండల్ 107వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని భారత దేశంలోని బి సి, ఓబీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ తీసుకొచ్చిన బి.పీ మండల్ వారి పితామహులు అయ్యారని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,బౌద్ధ గురూ బంతే భరద్వాజ్ లు అన్నారు. 1978 డిసెంబర్ లో అప్పటి ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ పౌర హక్కుల కమిషన్ వేసి 1990 డిసెంబర్ 31 వరకు నివేదిక ఇవ్వాలని,దానికి బిపి మండల్ ని చైర్మెన్ గా నియమించారని వారు పేర్కొన్నారు.వారి నివేదిక ప్రకారం అన్ని ప్రభుత్వసంస్థల్లో, విద్య, ఉద్యోగ అవకాశాల్లో వారి నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేశారని, వి.పి.సింగ్ ప్రభుత్వంలో అమలు చేసి బీసీ లకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించారని వారు తెలిపారు. భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం దీపక్, చమల్ ఉప్రే, ఉన్నారు.

## గ్రామ దేవత ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలి

-శాసన సభ్యులు పద్మావతి రెడ్డి

మోతె , ఆగస్టు 25 తెలంగాణ పత్రిక





సోమవారం మండల పరిధి లోని సిరికొండ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గోని బోనం ఎత్తుకొని గ్రామ లో మహిళలు చిన్నలు పెద్దలు కలిసి ఊరేగింపుగా బయలుదేరి బ్యాడు మేళలతో డప్పు వాద్యాల తో గొర్రె పోతులు మేక పోతుల కోడి పుంజులు పాల కాయలు నైవేద్యం చెల్లించడానికి పసుపు కుంకాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు గ్రామ దేవత ముత్యాలమ్మ నియోజక వర్గంలో ప్రజలందరినీ సుఖ సంతోషాలతో వర్ధిల్ల చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల మధు సూధన్ రెడ్డి రాష్ట్ర కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధు సూధన్ రెడ్డి , మండల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య , మాజీ జడ్ పి టి సి బానోతు మాత్రు నాయక్ , మాజీ జడ్ పి టి సి పందిళ్ళ పల్లి పుల్లా రావు , మండల సీనియర్ నాయకులు సామ చిన్న వెంకట్ రెడ్డి ,మండల నాయకులు బొల్లం నారాయణ, బొడ్డు సాలయ్య , బెల్లం వెంకటేశ్వర్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వీరన్న ,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గణేష్ , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి ,బొర్రా మధు సూధన్ ,మండల నాయకులు , గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్. సూరి నేని జనార్దన్. భౌతిక గాయానికి నివ్వాలనిపించిన

-సిపిఐ పార్టీ జిల్లా నాయకురాలు. కరిసే రత్నకుమారి

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 25 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కొత్తగూడెం నియోజవర్గ పరిధిలోని,రామవరం వనం దాసు గడ్డకు చెందిన ఆటో డ్రైవర్ ఏ ఐ టీ యు సి శాఖ కార్యదర్శి సూరి మేని జనార్ధన్,అనారోగ్యంతో నిన్న మరణించిన వార్త తెలిసినదే ఈరోజు అతని పార్థవదేహానికి జిల్లా కార్యదర్శి సాబీర్ భాషా, ఎర్రజెండా క ప్పి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు మహిళా సమాఖ్య నాయకురాళ్లు వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ, కరిష రత్నకుమారి, షాహిన్, భాగ్య లక్ష్మి,, మార్తమ్మ, దార్ల లక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, కైసర్, షమీమ్, శాంతి పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది,,జోహార్ జోహార్ జనార్ధన్ కి జోహార్. అని పిడికిలిప్పి నినాదాలు చేశారు. ఆయన త్యాగాలు హృదయపూర్వక. అయినా ఆశయ సాధనకి పనిచేస్తావని. ఈ సభ ముఖం ఆయన్ని కొనియాడారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మట్టిగణపతులే పెడుదాం పర్యావరణహితులంఅవుదాం

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, ఆగస్టు 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గణపతుల ఎత్తులు,డిజైన్ లు,విభిన్న అకృతుల తో పోటీ పడి మండ పలల్లో ప్రతిష్టిస్తున్నారు.డి. జె సౌండ్ లు,అలంకారాలు చేస్తూ పోటీ పడుతున్నారు. వాస్తవస్పృహనుకోల్పోతున్నారు.గణపతిఅంటేహితం. హితంచేయు ట మనిషి ధర్మం .ప్రకృతి మన హితం కోసం ఉంది.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను పె ట్టిదానికిఅనిచేయుటధర్మమా? దానితో తయారు చేసిన నీటి లో కరుగవు,నీటిని కాలుష్యం చేస్తాయి.చేపలకు నీటి జీవుల కు హాని చేస్తాయి.మట్టి గణప తుల నీటిలో సులభంగా కరు



గుతాయి.మట్టి గణపతుల సహజమైనది,నీటిలో సుల భంగా కరుగుతుంది. భూమికి ఎటువంటి నష్టం ఉండదు.ఇది పురాతన సంప్రదాయం ,మన పూర్వీకులు మట్టితోనే విగ్రహా లుతయారుచేసుకునేవారు.అందుకేశాస్త్రీయంగా,ఆధ్యా త్మికంగాశుభప్రదం.ఆరోగ్యకరమైంది కూడా,రంగులురసాయ నాలుఆరోగ్యానికిహానికరం,మట్టి గణపతులు సహజమైనవి కాబట్టి ఎటువంటి హాని ఉండ దు.జీవన చక్రానికిఅనుగుణం. “యతాస్థానంతతాలయం”అనే సూత్రం ద్వారా మట్టితో చేసిన గణ పతి మళ్ళీ మట్టిలో కలవడం జీవన చక్రాన్ని సూచి స్తుంది.ఇదితాత్కాలికత,ప్రకృతి లోఏకత్వం అనే భావనను సూచిస్తుంది.అన్నదానాలు,భక్తి కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే దానిలో పోటీ పడుతూ మట్టి గణపతుల ను ప్రతిష్టాత్మకంగా పెట్టి పూజిస్తాం.

# సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు

**-పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 25 ( తెలంగాణ పత్రిక )

చేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆరోగ్యం క్షీణించి మంచాన



పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నామన్నారు.జిల్లాలోని నాలుగు మండలాలలో (మంథని, జూలపల్లి, రామగిరి మరియు సుల్తానాబాద్) 44 గ్రామాలలో



గల 6921 మంది పించను దారులకు సులభముగా పింఛన్లు పంపిణి చేయుటకు ఈ యంత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట ఆగస్టు 25 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈరోజు నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రెండు పార్టీలు కూడా యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నాయి..రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు,నానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి యూరియా బస్తాలు కొనాలంటే నానో ఏరియా కొనాలని రైతులను వేధిస్తున్నారు..బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు..నర్సంపేట నియోజకవర్గం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరం..నర్సంపేట నియోజకవర్గం



ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఇంత అసమర్థ మైన, జవాబు దారి తనం లేని ఎమ్మెల్యేను ప్రజలు ఇప్పటివరకు చూడలేదు....కాంట్రాక్టు పనులలో, సంక్షేమ పథకాల పేరుతో కమిషన్లు వసూలు చేయడమే తప్ప ఈ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అభివృద్ధినీ ఏనాడూ పట్టించుకోలేదు..గాలికి గెలిచిన ముఖ్యమంత్రి గాలిలో గెలిచిన ఎమ్మెల్యే రైతుల యూరియా సమస్య పట్ల చిత్తశుద్ధి లేదు..కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదు..రాష్ట్రంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి, ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును అందుకున్నది కేసీఆర్ ప్రభుత్వం..ఓట్లకోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారు ఇవాళ గద్దెనెక్కిన తరువాత రైతులను ఏ దుస్థితి తీసుకువచ్చారో గత నెల రోజులుగా యూరియా కొరకు ఆందోళన చేపడుతున్న కూడా బిఆర్ఎస్ పార్టీ వాళ్ళే కావాలనే ధర్నాలు చేపిస్తున్నారు అని దుష్ప్రచారానికి ఒడిగడుతున్నారు, రాష్ట్రాన్ని నడిపే కాంగ్రెస్ పార్టీ వాళ్లేమో కేంద్ర ప్రభుత్వం బిజెపి పైన నెట్టుతున్నారు



కేంద్రం నడిపే బిజెపి పార్టీ ఏమో కాంగ్రెస్ పార్టీ మీద నేడుతున్నాడు ఎవరు ఏది నెట్టినా ఒకరు చిన్న దొంగ ఇంకొకరు పెద్ద దొంగ రాష్ట్రానికి రావాల్సినటువంటి యూరియా కెసిఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల ప్రభుత్వంలో మే 30 వరకు వానకాలం సీజన్ కు 40 శాతం మించి పిఎసిఎస్ గోదాం లలో నిల్వలు ఉంచడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యేలకు 12 శాతం కమిషన్ల పైనున్న చిత్తశు ద్ధిగాని జాగ్రత్తలు గానీ రైతుల పట్ల తీసుకోకపోవడమే ఈ దుస్థితికి కారణం రైతులు 10 ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులువచ్చారు.రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకులు, పిఎసిఎస్ ఛైర్మెన్,డైరెక్టర్, క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# శివ్వంపేట మండలంలోని సమస్యలపై

**-ఉప తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసిన బీజేపీ నాయకులు...**

శివంపేట/తెలంగాణ పత్రిక 25

ఈరోజు శివ్వంపేట మండలంలోని పలు సమస్యలపై మండల ఉప తహశీల్దార్ కి భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. శివ్వంపేట పట్టణంలోని చెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, కొత్తాపేట్ గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బీటీ రోడ్డును వేసి ఆ సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు, అలాగే మొన్న



మెదక్ జిల్లాలోని ఎక్కడ లేని విధంగా శివ్వంపేట మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడడం వల్ల మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన రహదారులు, ఇళ్ళు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని మరియు ఈ అతి భారీ వర్షాలకు మండలంలోని రైతుల పంటలు మునిగి చాలా నష్టపోవడం జరిగిందని వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే మంజూరు చేయాలని చెప్పారు, రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మండల ఉపతహశీల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ కి వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు , జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోప్యా నాయక్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , సీనియర్ నాయకులు నర్సారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ యువమోర్చా అధ్యక్షులు భాస్కర్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, విఠల్ నాయక్, నర్సింలు, సుధాకర్, షాదుల్ల, మహేష్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి, రాజు, బాల మల్లేష్, సికిందర్, భాస్కర్, రాంసింగ్ నాయక్, భిక్షపతి, రత్నాకర్, శివ శంకర్, అశోక్, రాజు, రవి కళ్యాణ్, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్, టీబీ అవగాహన పై జిల్లా స్థాయి క్విజ్ పోటీలు



కామారెడ్డి, ఆగస్ట్ 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖలోని ,జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్, టీబీ పై జిల్లా స్థాయి క్విజ్ పోటీలు యూత్ ఫెస్ట్ లో భాగంగా జిల్లా ఎయిడ్స్ నివారణ ,నియంత్రణ సంస్థ, కామారెడ్డి జిల్లాలోని 8 ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న 9 వ , 10వ తరగతి విద్యార్థులకు టిబి ఎడ్స్ పై నిర్వహించారు.. ఇందులో మొదటి ప్రైజ్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్ జిల్లా పరిషత్ హై స్కూల్ హనుమాన్ మందిర్ అక్షయ్ కుమార్, గౌస్ కు ద్వితీయ స్థానం (500)రూపాయలు క్యాష్ ప్రైజ్) జిల్లా పరిషత్ పాఠశాల దేవునిపల్లి కి చెందిన మీనాక్షి, మేఘన కు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ మేనేజర్ సుధాకర్, ఐ సి టి సి కౌన్సిలర్ నాగరాజు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సుధాకర్, జ్యోతి, స్రవంతి, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## “ పురాతన నిర్మాణాలు భావితరాలకు అందించాలి”

**-ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సదాశివనగర్ ప్రధాన కార్యదర్శి:విజయ్ కుమార్.**

ఎల్లారెడ్డి, ఆగస్టు25(తెలంగాణ పత్రిక):



పురాతన కట్టడాలు భావితరాలకు అందించాలి తప్ప వాటిని కూల్చివేయడం సరికాదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సదాశివనగర్ మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.సోమావారం ఆయన మాట్లాడుతూ...దాదాపు 600ఏళ్ల చరిత్ర కలిగిన తిరుపతిలోని హాథిరాం బాబాజీ మఠం కూల్చివేతపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకసారి పున:సమీక్షించుకోవాలని తెలియజేశారు.హాథీరాంజీ మఠానికి పెద్ద సంఖ్యలో బంజారాలు,సుగాలీలు,లంబాడీ భక్తులు భారతదేశం నలుమూలలాలో నుండి దర్శనం చేసుకోవటానికి వస్తారని అలాంటి మఠాన్ని కూల్చివేయడం పట్ల అక్కడి ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని తెలిపారు.వెంకటేశ్వర స్వామితో పాచికలు ఆడిన స్వామివారి తొలి భక్తుడైన హతిరాం మట్టం తొలగించడం సరికాదన్నారు.చరిత్రకు అద్దంపట్టే నిర్మాణాలను కాపాడాలని కానీ వాటిని కూల్చడం సరికాదన్నారు.పురాతన కట్టడాలు భావితరాలకు అందించాలి తప్ప వాటిని చరిత్ర నుంచి తొలగించడం కరెక్ట్ కాదని కొనియాడారు.

## పోస్ట్మాస్టర్లకు కొత్త మొబైల్స్ మంత్ర ఫింగర్ ప్రింట్ డివైస్ అడాప్టర్ ల పంపిణీ

కామారెడ్డి ,ఆగస్టు 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ కి కొత్త మొబైల్స్ మంత్ర ఫింగర్ప్రింట్ డివైస్ అండ్ స్క్రీన్ గార్డ్ అడాప్టర్ పంచ్ అండ్ కేబుల్ పూర్తి సెట్ ను పంపిణీ చేయడం జరిగింది, మొత్తము 211 సెట్స్ జిల్లాకు రావడం జరిగింది ఈ మొబైల్స్ ఉపయోగించి ఫేస్ రికగ్నిజేషన్ యాప్ ద్వారా పెన్షన్ పంపిణీ అనేది చేయడం జరుగుతుంది అదేవిధంగా ఎవరికైనా ఫేస్ రికగ్నిజేషన్ రానియెడల మంత్ర డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ తెలియజేసినారు. వీటి ద్వారా పెన్షన్ పంపిణీ నేరుగా లబ్ధిదారులకు చేరుతుంది. అంతేకాకుండా చాలా తక్కువ సమయంలో ఎక్కువ పెన్షన్లు పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎవరి పెన్షన్ వారే నేరుగా వచ్చి తీసుకొనడానికి ఒక మంచి సదవకాశం ను ఈ ప్రభుత్వం పెన్షనర్స్ అందరికీ కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అడిషన్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, టీజీ ఆన్లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్, డిపిఎం పెన్షన్స్ శోభా రాణి హాజరైనారు.

## రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలి

ఎల్లారెడ్డి, ఆగస్టు25(తెలంగాణ పత్రిక):



రాష్ట్రంలోని రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే విడుదల చేయాలని మండలంలోని రేషన్ డీలర్లు సదాశివనగర్ తహసిల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు.ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు గత ఐదు నెలల నుండి డీలర్లకు కమిషన్ రానందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.ప్రభుత్వం ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయలేదు.ఈనెల కమిషన్ ఆ నెల జమ చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కుంటూ అప్పులపాలయ్యమని వాపోయారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ను వేరు వేరు కాకుండా పాత పద్ధతిలో కమిషన్ ఒకేసారి విడుదల చేయాలని కోరారు.వెంటనే ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్లకు కమిషన్ వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు మొయినుద్దీన్,సెక్రటరీ రాజలింగం,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## కడియం పిరాయింపుపై ఏనుగుల రాకేష్ రెడ్డి ఫైర్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కడియం శ్రీహరి పార్టీ మార్పుపై నిన్న ఇచ్చిన క్లారిటీపై తెలంగాణ భవన్‌లో తీవ్రంగా స్పందించిన %దీ=ూ% రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, కడియంపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు,"కడియం అంటే కమిట్‌మెంట్ కాదు, కడియం అంటే కట్లపాము" అని వ్యాఖ్యానించిన ఆయన, 40 ఏళ్ల సీనియారిటీని చెప్పుకుంటూ ఎమ్మెల్యేగా గెలిచి, నెల రోజుల్లోనే తన కూతురికి ఎంపీ టికెట్ సాధించి, ఇప్పుడు పార్టీని పిరాయించి ఓరుగల్లు పరువు తీసారని ఆరోపించారు,కడియం శ్రీహరి తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, స్టేషన్‌ఘనపూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "కడియం పార్టీ మారింది నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు, తన అభివృద్ధి కోసం మాత్రమే" అని రాకేష్ రెడ్డి తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు,అతను మరింతగా మాట్లాడుతూ "నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరాను అంటున్న కడియం గారు, చేరిన రోజే ఆ విషయం చెప్పలేకపోవడం విచిత్రం,"40 ఏళ్ల రాజకీయ అనుభవం సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటి? ు నమ్మిన వారిని మోసం చేయడమేనా?"ఒక ఉపాధ్యాయ వృత్తి నుండి ఆరంభించి, ఉప ముఖ్యమంత్రిగా ఎదిగిన వ్యక్తి ఇలాంటి దౌర్భాగ్యానికి ఒరిగిపోవడం చాలా బాధాకరం,%దీ=ూ% ఇచ్చిన గౌరవం, కేసీఆర్ గారి నాయకత్వం అన్నింటిని వదిలి, తల్లిలాంటి పార్టీని వంచించిన ఘనత కడియం శ్రీహరికి దక్కింది,రాకేష్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ,మీ రాజకీయ ద్రోహం వల్ల ఓరుగల్లు పరువుపోయింది. ఇకపై ప్రజలు ఇలాంటి కట్లపాములను సహించరు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరడం ఖాయం" అని గట్టిగా హెచ్చరించారు.

## సౌత్ క్యాంపస్ లో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎన్ ఫార్మా కంపెనీలో ప్రాంగణ నియామకాలు

కామారెడ్డి ,ఆగస్టు 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల పరిధిలోని బేసిక్ వద్దగల తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎన్ ఫార్మా కంపెనీలో ఉద్యోగాలకు ఈనెల 26న ప్రాంగణ నియామకాలు చేపడుతున్నట్టు కెమిస్ట్రీ విభాగం అధ్యక్షులు డాక్టర్ బి. సాయిలు తెలిపారు. సౌత్ క్యాంపస్ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో 2022, 2023 ,2024 సంవత్సరాలలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ నియామకాలకు అర్హులు అని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ తమ నిజ ధ్రువీకరణ పత్రాలతో పాటు బయోడేటా మరియు ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లు కూడా తీసుకొని 26 /8/ 2025న ఉదయం 11:30 గంటలకు సౌత్ క్యాంపస్ కెమిస్ట్రీ విభాగానికి రావాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు:రాజులు

ఎల్లారెడ్డి, ఆగస్టు25(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలానికి చెందిన బీజేపీ కార్యకర్తలు అయిన వడ్ల రాజమౌళి,కుంట ప్రతాప్ రెడ్డి కుటుంబాలను కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు నీలం చిన్నరాజులు సోమవారం పరామర్శించారు.ఇటీవల వారి కుటుంబ సభ్యులు మరణించగా,బాధితుల పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావు,మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తిరుమల చక్రధర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ సాయిలు,మండల ఉపాధ్యక్షులు సాగర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సాయిరెడ్డి,గంగాధర్,రాజారెడ్డి శక్తికేంద్ర నాయకులు సత్యంరెడ్డిపూర్వ కార్యకర్త సుదర్శన్ రెడ్డి,బూతు అధ్యక్షులు మహేష్,నవీన్,నారాయణ రెడ్డి,రమేష్ రెడ్డి,కార్యకర్తలు ఆకుల శ్రీకాంత్(బీజేవైఎం)నవీన్ రెడ్డి (బీజేవైఎం)కిషన్,భాస్కర్ శేఖర్ దిలీప్ రెడ్డి,రమేష్ రెడ్డి,సందీప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి ఎమ్మెల్యే కృషి



ముధోల్: 25ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రజా ఆరోగ్యానికి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఎంతో కృషి చేస్తున్నారని బాసర, ముధోల్ మండల బీజేపీ నాయకులు అన్నారు.సోమవారం బైంసా పట్టణంలో ని ఎమ్మెల్యే నివాసంలో బాసర, ముధోల్ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేద ప్రజల సంక్షేమానికి నిరంతరంగా పాటుపడుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్, సాయిలు, సాయినాథ్, బిద్దుర్ రమేష్,బి. సాయి తో తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 25



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ వి.వాణి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.విజయలక్ష్మి అధ్యక్షతన మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నేటి మహిళలు ఆధునిక శక్తిగా ఎదిగి అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకొని, రాజకీయ,ఆర్థిక, సామాజిక, సాంకేతిక, అంతరిక్ష రంగాలలో దూసుకుపోతున్న తీరును ఎంతగానో ప్రశంసించారు. నేటి సమాజంలో మహిళలు ఎన్నో ఒడిదడుగులను ఎదుర్కొన్నప్పటికిని తాము పనిచేస్తున్నటువంటి రంగాలలో పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని అభివర్ణించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం బలమైన చట్టాలు రూపొందించి అమలు పరచాలని కోరారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను నిర్మూలించుటకు ప్రతి వ్యక్తి బాధ్యత గల పౌరులుగా నడుచుకోవాలని, సమాజంలో స్త్రీ పురుషులు సమానత్వాన్ని పెంపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. భారత దేశంలో మహిళల సమానత్వాన్ని తెలియజేస్తున్న రాజ్యాంగంలోని పలు నిబంధనలు చట్టాల గురించి వివరించారు. మహిళా సమానత్వ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినులు పోస్టర్ మోడల్ ప్రజెంట్ చేసి, ఆ పోస్టర్లో వారు లిఖించిన అంశాలను సవివరంగా వివరించారు. పోస్టర్ ప్రజెంటేషన్ చేసిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం. ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు, ఎన్ఎస్ ఎస్ పీవో పాక ధర్మపురి, టి.ఎస్.కే.సి. కోఆర్డినేటర్ డాక్టర్. జె శ్రావణ్ కుమార్,డాక్టర్. కె.వి.బిక్షమయ్య శ్రీనివాస్, మనోహర్, సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, భార్గవి, శైలజ, దీపిక,రమ్య, రవీందర్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు అధిక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు

-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజు.

-ఉప సర్పంచ్ బట్టు అరుణ రవి తో పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు.

నర్సంపేట ఆగస్టు తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం,దుగ్గొండి మండలం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన బి ఆర్ యస్ లో చేరిన పలువురు కార్యకర్తలు నాయకులు,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి ...కొల్లూరి రాజు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు,దేశాయిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బట్టు అరుణరవి తో సహా పలువురు పార్టీని వీడారు.కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు....అభివృద్ధి కోసం బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్న యువత.కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతను మోసంచేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి....రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రస్తుత ఎమ్మెల్యే....నియోజకవర్గ అభివృద్ధి నిధులను సొంత ఏజెన్సీ కాంట్రాక్టు సంస్థకు మళ్లించుకుంటున్నా ప్రస్తుత ఎమ్మెల్యే....రైతుల యూరియా కష్టాలు తీర్చలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం...కేసీఆర్ నాయకత్వం లో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసాను.....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి శూన్యం..మండల అభివృద్ధికి నేను తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ తో కొట్లాడి వందల కోట్ల నిధులు నర్సంపేట నియోజకవర్గానికి నిధులు తెస్తే అవి చెల్లవని కాంగ్రెస్ పార్టీ అసమర్థ నాయకులు ప్రచారం చేస్తున్నారు...అదే జీవో ల ద్వారా వచ్చిన రోడ్ల పనులు రద్దు చేస్తున్నారు..సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారు..పోలీసులను ,అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై ,మా పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ కార్యదర్శి ,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసి లు,క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ పార్టీ ముఖ్య నాయకులు , పార్టీ పెద్దలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనహిత యాత్ర పేరుతో ప్రజలను వంచించే యాత్ర

-కాంగ్రెస్ కథ కంచికి చేర్చే యాత్ర..

-అబద్దాల ప్రచారంలో కాంగ్రెస్ నేతల పోటాపోటీ..

పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు25 ఆడిచర్ల రమేష్(తెలంగాణ పత్రిక)



దొంగఓట్లతో బండి సంజయ్ గెలిచాడని అబద్దాలు మాట్లాడి ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సంజీవరెడ్డి మాట్లాడుతూ, బీసీ కాబట్టే సంజయిని బీజేపీ అధ్యక్ష పదవి నుండి తొలగించారని అసత్య ఆరోపణలు చేసిన ముఖేష్ గౌడ్ అనవసరంగా నోరు పారేసుకుని సంజయ్ దేష్ ముఖ్ దొర అని మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. బహుశా మహేష్ గౌడుకు మతి భ్రమించినట్లుందని, ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాల్సిన సమయం వచ్చినట్లుందని ధ్వజమెత్తారు. హిందూ సనాతన ధర్మంకోసం నిరంతరం పోరాడే పార్టీగా బీజేపీ, పోరాడే నాయకుడిగా బండి సంజయ్ నిలుచున్నారని ఆయనపై అసత్య ఆరోపణలు చేయడం పట్ల సంజీవరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతుకోస్తుంటే నోరెందుకు మెదపడంలేదని ప్రశ్నించారు. ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ అభ్యుద్ధి కోసం కోసం రూ. 20వేలకోట్లకు పైగా నిధులు తీసుకురావడంలో సంజయ్ విజయం సాధించారని తెలిపారు. ముకేష్ గౌడ్ చేపట్టింది జనహితయాత్ర కాదని ప్రజలను వంచించే యాత్రగా ఆయన అభివర్ణించారు. అబద్దాల ప్రచారంలో రాహుల్ గాంధీతో కాంగ్రెస్ నేతలు పోటీ పడుతున్నారని, వీరి అబద్దాలతో కాంగ్రెస్ పార్టీని నిలువునా ముంచబోతున్నారని సంజీవరెడ్డి పేర్కొన్నారు.

# చికిత్స పొందుతున్న అంగన్వాడి విద్యార్థులను

-పరామర్శించిన బీజేపీ నాయకులు

శివంపేట/తెలంగాణ పత్రిక 25



మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బిందెలో చనిపోయిన ఎలుక ఉన్న నీళ్లు తాగడంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులు చికిత్స పొందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల కలిసి దవాఖానను సందర్శించి విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో, హాస్పటల్ సూపరిండెంట్ మరియు డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకోవడం జరిగింది. అలాగే హాస్పటల్లో ఉన్నటువంటి సమస్యలను కూడా సూపరిండెంట్ గారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, బాలరాజ్, బీజేపీ నాయకులు నర్సారెడ్డి, సుధాకర్, విట్టల్ నాయక్, రాంసింగ్ నాయక్, రత్నాకర్, నర్సాపూర్ నాయకులు చంద్రయ్య, రామ్ రెడ్డి, రాజు, భిక్షపతి, కృష్ణ, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

## ములుగురాజీవ్ యువ వికాస పథకం ఎక్కడ అని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మకంటి రమేష్ వర్మ ఒక లేఖ విడుదల చేశారు

ములుగు జిల్లా తెలంగాణ పత్రిక అగస్టు 26(,జిల్లా బ్యూరో)



ఈ సందర్భంగా బొమ్మకంటి రమేష్ వర్మమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిస్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రభుత్వం అమలు చేయడంలో జాప్యం జరిగిందని బొమ్మకంటి రమేష్ వర్మ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు ఈ పథకంపై బోలెడు ఆశలతో ఉండి పథకం అమలు కాకపోవడం వల్ల పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి అనేక ప్రైవేటు కంపెనీలలో పని చేస్తూ శ్రమదోపిడికి గురి అవుతూ పని తక్కువ వేతనంతోటి పూట గడుపుకుంటూ వారి వారి కుటుంబాలను పోషిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు పథకాన్ని అమలు చేసి ఆర్థిక చేయూత అందించడం వల్ల స్వతహాగా ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉంటాయి కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర జిల్లాఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేయాలని,,చేయని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com